
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 26, జులై 2024 | 16 పేజీలు



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి జూలై 25 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.

11లో...

# నీళ్ళు, నిధుల మంజూరులో చోటు దక్కేనా ..?



**దశాబ్దాలు గడుస్తున్నా తీరని సాగునీటి సమస్యలు**
**నిండు వర్షాకాలంలో వెలవెలపోతున్న రిజర్వాయర్‌లు**
**నిధుల లేమితో నిలిచిపోయిన కాలువల నిర్మాణాలు**
**చేతులెత్తేస్తున్న గుత్తేదారులు**
**నేతలు మారుతున్న మారని తలరాతలు**
**అసెంబ్లీ సెషన్‌పైనే గంపెడాశలు**

భువనగిరి, ప్రభాతవార్త : సాగునీటి వనరులు లేక ఎడారిలా మారుతున్న యాదాద్రి జిల్లాలోని కర్షకుల కన్నీళ్ళు తుడవడానికి ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సెషన్‌లో ఫలితం దక్కేనా అనే అన్నదాతలు నిరీక్షలు చేస్తున్నారు. ఈ జిల్లాలో పూర్తిగా బిక్కేరు వానదేవుని కరుణ కటాక్షాలపైనే ఆధారపడి వ్యవసాయాన్ని సేద్యం చేయడం పరిపాటి. గత రెండు దశాబ్ధాల కింద సాగునీటి సమస్యను తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో గత 18 యేండ్ల క్రితం అప్పటి పాలకులు సాగునీటి వనరులను రప్పించడానికి బున్యాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపెల్లి కాలువ నిర్మాణాలతో పాటు నవాబుపేట రిజర్వాయర్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.

2 లో..



2 లో..

## వ్యవసాయ మార్కెట్ యార్డులకు ఆదాయ లక్ష్యం ఖరారు

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 21 వ్యవసాయ మార్కెట్ యార్డులు**
**లక్ష్యాలను చేరుకునేందుకు కార్యాచరణ**

ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక చర్యలను తీసుకుంటుంది. రైతుల సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. రైతు భరోసా, రైతు బీమా, రైతులకు రుణమాఫీ పథకం, సబ్సిడీపై యంత్రాల సరఫరా తదితర పథకాలను ప్రభుత్వము ప్రవేశపెట్టి వ్యవసాయ రంగాన్ని అగ్ర భాగాన నిలిపేందుకు చర్యలు తీసుకుంటుంది. తెలంగాణలో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎక్కువ శాతం మంది ఉన్నారు. వారి జీవనాధారం వ్యవసాయం. వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు, మద్దతు ధర కల్పించేందుకు, రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

## పారిశుద్ధ కార్యక్రమాన్ని పరిశీలించిన జడ్పీ సీఈఓ

2లో...



తిరుమలగిరి ప్రభాతవార్త: తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సూర్యాపేట జిల్లా జెడ్పి సీఈఓ అప్పారావు డిఆర్‌డిఏపిడి మధుసూదన్ రాజులు గురువారం పరిశీలించారు.

## సరిహద్దు నిఘాపై అప్రమత్తంగా ఉండాలి

- గంజాయి, మత్తు పదార్థాలు, గుట్కా తరలింపుపై కఠినంగా వ్యవహరించాలి
- అనుమానిత వ్యక్తులు, వాహనాలపై దృష్టి పెట్టాలి
- ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్ పోస్టులలో నిఘా చేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు.



2లో...

# వ్యవసాయ మార్కెట్ యార్డులకు ఆదాయ లక్ష్యం ఖరారు

మొదటి పేజి తరువాయి...

వారి జీవనాధారం వ్యవసాయం. వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు, మద్దతు ధర కల్పించేందుకు, రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. రైతును రాజును చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వము ముందుకు సాగుతూ అందరి ప్రశంసలను పొందుతుంది. ఇప్పటికే వానాకాలం వివిధ పంటల సాగు వివరాలను ప్రభుత్వము ప్రకటించింది. ఎన్ని ఎకరాల్లో పంటలు వేయాలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రకటించింది. వానాకాలం వ్యవసాయ పనులు కూడా ప్రారంభమయ్యాయి. వారం పది రోజుల్లో నాట్లు వేయడము పూర్తి చేసేందుకు రైతులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు కూడా రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు ప్రయోజనం కలగడంతో ప్రభుత్వం కూడా వాటి బలోపేతానికి చర్యలు తీసుకుంటుంది. ప్రతి సంవత్సరం వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఆధాయ లక్ష్యాలను ప్రభుత్వము నిర్ణయిస్తుంది. ఈ సంవత్సరం కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 21 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు లక్ష్యాలను నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిఆదాయ లక్ష్యాలను వ్యవసాయ మార్కెట్ కమిటీలకు అదికారులు లక్ష్యాలను నిర్ణయించారు. వ్యవసాయ మార్కెట్‌లకు ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పాతబకాయలు జమ కావటం, వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు, గిడ్డంగుల అద్దెలు, లైసెన్సులు, చెక్కు పోస్టులతో ఆదాయం లభిస్తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆదాయ లక్ష్యాన్ని మార్కెటింగ్ శాఖ అధికారులు నిర్ణయించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఇరవై ఒక్క వ్యవసాయ మార్కెట్ కమిటీల లక్ష్యాలు అధికారులు నిర్ణయించారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ 237.69లక్షలు, కోదాడకు 104.58 లక్షలు, నల్లగొండకు 610.99 లక్షలు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి 462.47 లక్షలు, మిర్యాలగూడకు 2832.ఎ54 లక్షలు హాలియా మార్కెట్ కమిటీకి 316.58 లక్షలు, దేవరకొండకు 679.64 లక్షలు, నిడమనూరుకు 304.43 లక్షలు, చిట్యాయలకు 378.04 లక్షలు, వలిగొండ మార్కెట్




కమిటీకి 530 లక్షలు, మోత్కూర్ మార్కెట్ కమిటీకి 620 లక్షలు, చౌటుప్పల్ మార్కెట్ కమిటీకి 388 లక్షలు, ఆలేరు మార్కెట్ కమిటీకి 336 లక్షలు, భువనగిరికి 375 లక్షలు, హుజూర్ నగర్‌కు 86.71 లక్షలు, తుంగతుర్తికి 1.86 లక్షలు, నేరేడుచర్ల మార్కెట్ కమిటీకి 74.18 లక్షలు, తిరుమలగిరికి 60.25లక్షలు, శాలిగౌరారం మార్కెట్ 143.00 లక్షలు, వీటినగర్ మార్కెట్ కమిటీకి 374.00 లక్షలు, చండూరుకు 400.54 లక్షల రూపాయలు లక్ష్యంగా ఖరారు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 21 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో గతంలో విధించిన లక్ష్యంలో బకాయిలు పేరుకుపోయాయి. దీంతో వాటితో కలిపి ఈసారి లక్ష్యాన్ని ప్రకటించారు. సూర్యాపేట జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలు విధించిన లక్ష్యాన్ని సకాలంలో చేరుకుంటున్నాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని మార్కెట్ కమిటీల్లో బకాయిలు పేరుకు పోతున్నాయి. సూర్యాపేట జిల్లాకు తక్కువ లక్ష్యాన్ని విధించినట్లు అర్ధమవుతుంది. అధికారులు ఆదాయాన్ని రాబట్టుకునేందుకు ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగనున్నారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోకపోతే బకాయిలు పేరుకు పోతాయి. ఈ క్రమంలో ప్రత్యేక దృష్టి సారించి నిర్ణయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ఇప్పటినుంచి చర్యలు తీసుకుంటున్నారు.

# సరిహద్దు నిఘాపై అప్రమత్తంగా ఉండాలి



మొదటి పేజి తరువాయి...

గురువారం ఆయన నియోజకవర్గంలోని హుజూర్‌నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లతోపాటు మట్టపల్లి వద్ద కృష్ణానది వద్ద ఉన్న తెలంగాణ- ఆంధ్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ఇటీవల గంజాయి కేసులు ఎక్కువగా నమోదవుతున్నందునఇతర ప్రాంతాల నుంచి తరలించే గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్ధాల రవాణా సరిహద్దు ప్రాంతాల నుంచే వచ్చే అవకాశం ఉన్నందున ఇక్కడ ఉన్న చెక్‌పోస్ట్ సిబ్బంది వచ్చిపోయే వాహనాలతోపాటు అనుమానిత వ్యక్తులను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. నేరాల నివారణకు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పరస్పరం డివిజన్లలోని పోలీసులు సహకరించుకొని నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు. అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడంతోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. గంజాయి, ఇతర నేరాల్లో ఉన్న పాత నేరస్తులపై నిఘా ఉంచి నేరాలను అడ్డుకట్ట వేయడానికి కృషి చేయాలన్నారు. 100 నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్ప ందించి చర్యలు తీసుకోవాలని డివిజన్‌లోని పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ల క్రైమ్ రికార్డులు, కేసుల పరిశోధన మొదలైన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ జి.చరమంరాజు, ఎస్‌ఐలు జి.ముత్తయ్య, వీరాంజనేయులు, రవీందర్‌నాయక్, సైదులు తదితరులున్నారు.

# నీళ్ళకు నిధుల మంజూరులో చోటు దక్కేనా ..?

మొదటి పేజి తరువాయి...

యేండ్లు గడిచిపోతున్నా .. నేతలు మారిపోతున్నా .. సాగునీటి కరువులను మూడు అడుగులు ముందుకు ... ఆరు అడుగులు వెనకకు అన్న చందంగా సాగునీటి కాలువల నిర్మాణాల పరిస్థితి నెలకొంది. జిల్లా పరిధిలోని గుండాల, మోత్కూరు, లింగాలఘనపురం, ఆత్మకూరు (ఎం) మండలాల్లోని వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులు కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం గత 15 యేండ్ల క్రితం నవాబుపేట రిజర్వాయర్‌కు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టు కింద 0.442 టీఎంసీ నీటి నిల్వ సామర్ధ్యంతో శ్రీకారం చుట్టారు. ఇది పూర్తి అయితే సుమారు 52,400ల ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇందుకు గాను అప్పటి ప్రభుత్వం 2009 అక్టోబర్ నెలలో రూ.252.50కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇట్టి పనులను 48 నెలల్లో పూర్తి చేయాల్సి ఉండగా, నిదుల కొరతతో పాటు సాంకేతిక సమస్యలు తోడు అవ్వడంతో అంచనా వ్యయాన్ని మరో రూ.24 కోట్లకు పెంచుతూ సదరు పనులను మార్చి 31, 2024 వరకు పొడిగించినప్పటికి నేటికి మరో 10 కిలోమీటర్ల కట్టు కాలువ మెయిన్ కెనాల్, ఒక కిలోమీటర్ పొడువు తవ్వకుండానే చెతులెత్తేశారు. దీనికి అంతటికి ప్రధాన కారణం చేసిన పనులకు బిల్లులు రాకపోవడమే ప్రధాన కారణం అని తెలుస్తుంది. ఈ పనులు చేపట్టాల్సిన గుత్తేదారులు సైతం చేతులెత్తేశారు. వాస్తవంగా మరో 91 ఎకరాలలో భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. అలాగే బీ.బీ.నగర్ మండలం మత్త అనంతారం నుంచి పహిల్వాన్‌పురం మీదుగా, ఆత్మకూరు, మోత్కూరు, అడ్డగూడూరు మండలం ధర్మారం చెరువులోకి సాగునీటి వనరులను రప్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలోని అప్పటి చిన్ననీటివనరుల శాఖ మంత్రి శతృచర్ల విజయరామరాజు ఏప్రిల్ 24, 2006న ధర్మారంలో శంకుస్థాపన చేశారు. 18 యేండ్లు గడిచిపోతున్నా ఈ బున్యాదిగాని కాలువ ముందుకు నడవకపోవడమే కాకుండా తీసిన కాలువలు సైతం పూడిపోతూ బొందలుగా మారుతున్నారు. ఇదే కాలువ పూర్తిగా పిచ్చిచెట్లతో నిండిపోయాయి. వాస్తవంగా 98.64 కిలోమీటర్ల కాలువను తీయడానికి అప్పటి ప్రభుత్వం రూ. 4.53కోట్లను మంజూరు చేసింది. ఈ కాలువ నిర్మాణం పూర్తి అయితే 48 గ్రామాల్లోని చెరువుల్లోకి సాగునీరు వచ్చే అవకాశం ఉంది. నిధుల లేమితో అసంపూర్తిగా ఆగిపోయిన ఈ కాలువను తిరిగి వేగవంతంగా పూర్తి చేసేందుకు మాజీముఖ్యమంత్రి కేసిఆర్ జీవోఆర్‌టీ 934 ద్వారా మరో రూ.284.85కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో బున్యాదిగాని కాలువతో పాటు ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపెల్లి కాలువల నిర్మాణాలను సైతం పూర్తి చేయాల్సి ఉందని ఆర్డీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. 8 యేండ్లు గడిచిపోతున్నా నేటికి కాలువల నిర్మాణం ముందుకు సాగడం లేదు. మరో రూ.200 కోట్లలను మంజూరు చేస్తే బున్యాదిగాని కాలువ పూర్తి అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటుగా జిల్లాలో ఇతర మండలాల్లోని వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులు అందడానికి గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కింద ప్యాకేజీ 15 కింద గంధమల్లలో 4.28 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని గంధమల్లలో నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ రిజర్వాయర్ పూర్తి అయితే 63,300ల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. గజ్వేల్లి మండలం కొండకండ్ల గ్రామం నుంచి యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం నుంచి సంస్థాననారాయణపురం మండలం, కొల్లాపురం గ్రామం వరకు నీటి కాలువలను తవ్వాల్సి ఉంది. వాస్తవంగా 35.15 కిలోమీటర్ల పొడువు తవ్వాల్సి ఉంది. సుమారుగా 69 శాతం పనులు పూర్తి అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా.. కాలువల తవ్వకంతో భూములు కోల్పోయే అనేకమంది రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. ప్యాకేజీ 16 కింద బస్వాపురం రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టు కింద సుమారుగా 55.14 కిలోమీటర్ల పొడువు కాలువ తవ్వి బున్యాదిగాని కాలువకు అనుసందానం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు కింద సైతం 62 శాతం పనులు పూర్తి అయినట్లు అదికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కింద కాలువల తవ్వకంలో 5891 ఎకరాలలో భూములు సేకరించాల్సి ఉండగా 19.0 ఎకరాలు సేకరించి రూ.150.51కోట్లను పరిహారంగా చెల్లించారు. మిగిలిన 4250 ఎకరాలను భువనగిరి, చౌటుప్పల్, వలిగొండ మండలాల రైతుల నుంచి సేకరించాల్సి ఉంది. అందుకు ప్రభుత్వం నుంచి నిదులు విడుదల చేయాల్సి ఉంది. మరో ప్రతిష్టాత్మకమైన నృసింహాసాగర్ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 25వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు కింద కాలువల నిర్మాణం పూర్తి చేయడానికి 4248 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, 2010 ఎకరాలను సేకరించి రూ.364.24 కోట్లను రైతులకు నష్టపరిహారం చెల్లించారు. వాస్తవంగా నృసింహాసాగర్ రిజర్వాయర్ నుంచి వడపర్తి, అనంతారం, పగిడిపల్లి, హన్మపురం మీదుగా చెరువులను నింపాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు సైతం 87 శాతం పూర్తి అయింది. ఈ రిజర్వాయర్ నిర్మిస్తే తిమ్మాపురం, లక్ష్మినాయకుడితండా, బోంగల్‌నాయకుడి తండా, గ్రామాలు పూర్తిగా మునిగే అవకాశం ఉండడంతో తిమ్మాపురం వాసులకు ఉస్మాబాద్‌ను లక్ష్మినాయకుడితండా వాసులకు దాసరపల్లిలో భూములు కేటాయించినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. కానీ పూర్తి స్థాయిలో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు గ్రామాన్ని కోల్పోయే బాధిత కుటుంబాలకు ఆశించిన స్థాయిలో పరిహారం చెల్లించకపోతుండడంతో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సెషన్‌లో నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిపోయిన సాగునీటి వనరులు ముందుకు కదిలేలా పట్టుబట్టి నిదులు ఏ మేరకు మంజూరు చేయిస్తారో వేచి చూడాల్సిందే. దశాబ్దాల తరబడి నుంచి సాగునీటి వనరుల కోసం కన్నీళ్ళ నడుమ వ్యవసాయ సేద్యం చేస్తున్న కర్షకుల కన్నీళ్లను తూడ్చేందుకు ఈ బడ్జెట్ సెషన్‌లో అయినా నిదులు మంజూరు అవుతాయా అని గంపెడాశలు పెంచుకున్నారు.

# పారిశుద్ధ కార్యక్రమాన్ని పరిశీలించిన జడ్పీ సీఈఓ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సూర్యాపేట జిల్లా జెడ్పి సీఈఓ అప్పారావు డిఆర్‌డిఏపిడి మధుసూదన్ రాజులు గురువారం పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు వస్తాయని, ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. నిలువ ఉన్న గావులలో, తొట్టెలలో నీరును నిలువ ఉంచుకోకుండా పారబోయాలని వారు తెలిపారు. నీరు నిలువ ఉండడం వలన దోమలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వాటి వల్ల సీజనల్ వ్యాదులతో పాటు విసర్జరాలు వస్తాయని వాటి బారిన పడకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. వారి వెంట ఎంపీడీవో బి.లాజర్, ఎంపీఓ కే.మారయ్య, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అన్యాయం

**: బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్**

*బీబీనగర్, జూలై 25 ప్రభాతవార్త*



రాష్ట్ర నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7.3 శాతం ఇది గత ఓటాన్ బడ్జెట్‌లో కేటాయించిని బడ్జెట్ కంటే తక్కువం. గత బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ21,289 కోట్లు కేటాయించింది. అది ప్రస్తుతం రూ. 21,292 కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్యాయే మాత్రం అభివృద్ధి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని చెప్పిందని, ఆ దిశగా బడ్జెట్ కేటాయింపులు చేయలేక పోయిందన్నారు. గత ఎన్నికల ముందు విద్యా రంగానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో గురుకుల పాఠశాలలు, యూని వర్సీటీలు విద్యా రంగానికి ఎంతో దోహదపడ్డాయనాౖను. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్సిటీకి అబివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారన్నారు. కానీ యూనివర్సిటీలు అభివృద్ధి కోసం రూ.500 కోట్లు మ్రాతమే కేటాయించిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్సిటీలకు కనీసం నిర్వా హణకు కూడా నిధులు సరిపోవన్నారు. ఒక్క ఉస్మానియా యూనివర్సిటీకి రూ.350 కోట్లకు పైగా నిర్వాహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహణ, జెఎన్టీయు ా వాచ్, సైన్స్, ఆర్ట్స్, మహిళా యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవన్నారు. మరో రెండు ఐఐటిలు కేటాయిస్తామని చెప్పి ఊసే లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణం భర్తీ చేయాలన్నారు. తక్షణమే బడ్జెట్‌ను సవరించి విద్యా రంగానకిఇ అధిక నిధులు కేటాయించి మరింత బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, జూలై 25 ప్రభాతవార్త*



డిసిఎం ఢీకొన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం దామరచర్ల మండలంలో చోటు చేసుకుంది. వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన ఎర్రబోయిన కోటయ్య(49) బుధవారం తన పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా దామరచర్లలో డిసిఎం వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మిర్యాలగూడలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు హరికృష్ణ ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ రవి తెలిపారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి

*చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సా ్థనిక మౌళిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మందోళ్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయిచెర్వు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమస్యలను చూపుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాలు కురుస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని, గ్రామాల్లో పారిశుద్యం పడకేసిందన్నారు. మురుగునీరు చేసి దోమల స్వైర్య విహారం చేస్తున్యాన్నారు. తక్షణం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ పంచాతయీ కార్యదర్శికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, ఇట్టబోయిన శేఖర్, కొండె అంజయ్య, నూనె సాలయ్య, వల్లూరి వెంకటేశం, కస్తూరి లింగస్వామి, మంద బుచ్చిరెడ్డి, పాపగల్ల పరమేష్, చిందం శ్రీనివాస్, గొర్రె భాస్కర్‌రెడ్డి, రాజమల్లయ్య, వంకట్‌రెడ్డి, ఉస్మాన్, మంద కృష్ణారెడ్డి, యాట ప్రశాంత్, రాములు తదితరులున్నారు.

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి అత్మహత్య

*మిర్యాలగూడ, జూలై 25 ప్రభాతవార్త*



అప్పులవాళ్ల వేధింపులు భరించలేక వ్యక్తి అత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం మండలంలోని కొండ్రపోల్‌లో జరిగింది. పోలీసులు, గ్రామస్తుల కథనంమేరకు దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన రాయికింద గోపాల్ (గురుస్వామి) (54) బుధవారం రాత్రి తన ఇంటిలో క్రిమి సంహారక మందు సేవించి అత్మహత్యా యత్నానికి పాల్పడగా, గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు రాసిన సూసైడ్‌లేటర్‌లో దామరచర్ల మండలకేంద్రానికి చెందిన ఇద్దరు వడ్డి వ్యాపారులు ఇటీవల డబ్బులు చెల్లించాలంటూ, లేనిపక్షంలో ఇంటికివచ్చి గొడవ చేస్తామంటూ వేధించినట్లు తెలిపారు. రాళ్లవాగుతండా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద ప్లాట్ కొనుగోలు చేయగా, అతని దాయాదులు బెదిరిస్తున్నట్లు లేఖలో రాసినట్లు బంధువులు తెలిపారు. ఈ సంఘటనపై మృతుడు గోపాల్ కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ నిరసన

*చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ సబ్ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు, కక్షి దారులకు మెరుగైన సేవలు అందుతాయని, జిఒ నెం. 50ను వెంటనే రద్దు చేయాలని చౌటుప్పల్ బార్ అసోసిసయేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. కోర్టు మధ్యాహ్న భోజన సమయంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రామన్నపేట కోర్టులో సబ్ కోర్టు ఏర్పాటు చేస్తూ వెలువడిన జిఒ నెం. 50ను వెంటనే రద్దు చేయాలని, జిల్లాలో రెండో డివిజన్ కేంద్రంగా, ఎసిపి హెడ్ క్వార్టర్‌గా ఉన్న చౌటుప్పల్ కోర్టులో సబ్ కోర్టు ఏర్పాటు చేయడం సరైందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిదులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, మహిపాల్‌రెడ్డి, శేఖర్, శ్రీశైలం, ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటా చలపతి, భిక్షమయ్య, వాకిటి నర్సింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, పరమేష్, ఖయ్యూం పాషా, రాఘవేంద్ర, సత్యనారయణ, శ్రీకాంత్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వలస కార్మికుడు మృతి

*చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలం కొయ్యల గూడెం స్టేజి వద్ద హైద్రాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని డిసిఎం ఢీకున్న ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతది చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దోతిగూడెం సమీపంలోని హెజిలో పరిశ్రమలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు శంకర్ ఓరాన్(35) సొంత పనిమీద చౌటుప్పల్‌కు వచ్చేందుకు కాలి నడకన రోడ్డు దాటుతున్న తరుణంలో డిసిఎం ఢీ శంర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

## బదిలీపై వెల్తున్న ఉపాధ్యాయురాలు సునితకు ఘన సత్కారం

*బీబీనగర్, జూలై 25 ప్రభాతవార్త*

కొండమడుగు ప్రాథమిక పాఠశాలలో 13 సం.రాలగా ప్రధానోపాధ్యాయులుగా విద్యాబోధన చేసి ప్రమోషన్‌పై బదిలీ అయిన కొప్పుల సనితను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాలలో పనిచేసినంత కాలం విద్యా భివృద్ధికి అంకిత బావంతో విద్యార్ధులకు చదువు, సంస్కారంను నేర్పించ దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం కవిత, స్రవంతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ, మాజీ సర్పంచు ఇస్తారి, రాజమల్లేశం, శ్రీకాంత్, ఉపాధ్యా యునీ, ఉపాధ్యాయులు, విద్యార్ధినీ, విద్యార్ధులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





**మునగాల ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయి స్టేజ్ వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల గ్రామానికి చెందిన మెడికల్ షాప్ యజమాని రామకృష్ణ అలియాస్ రాంబాబు తాడువాయి స్టేజి సమీపంలో ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా కోదాడ నుండి హైదరాబాదు వెళుతున్న టీఎస్ 06 ఈఆర్ 1414 నెంబర్ గల కారు ఢీ కొన్న సంఘటనలో రాంబాబు తలకు కుడి కాలుకు త్రీవంగా గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. మృతుడు రాంబాబు(58) మృతదేహానికి స్థానిక జిల్లా కేంద్ర హాస్పిటల్ నందు డాక్టర్లు పోస్టుమార్టం శవ పంచనామ నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు స్థానిక ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భార్య లక్ష్మీ శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మరడలం పారుపల్లి గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన తాటికాయల కొమురయ్య, తాళ్లపల్లి లాజరస్ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున హార్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏఎంసి మాజీ చైర్పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, కోశాధికారి భూపతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదనం

**కోదాడ (ప్రభాతవార్త):**

అన్ని దానాల కన్నా గొప్పదానం రక్తదానం, రక్తదానం చేయండి మరియొకరికి ప్రాణదాతలుగా నిలవండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. శనివారం స్థానిక తిరుమల హాస్పిటల్‌లో నడిగూడెం మండలం రామాపురం గ్రామం బొమ్మల్మగాని పుల్లమ్మకు అత్యవసర ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం అని తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కొమరబండకు చెందిన మంద నాగేంద్రబాబు బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచాడు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు



తెలియజేశారు. మంద నాగేంద్రబాబు ఇప్పటివరకు ఎంబీఎం ట్రస్టు ద్వారా 7 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని, వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు మాతంగి సురేష్, ములుగూరి సైదులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




# బడ్జెట్‌తో విద్యారంగానికి అన్యాయం

**నడిగూడెం,జూలై25, (ప్రభాతవార్త) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు తగ్గించారని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించిందని అన్నారు. గత బడ్జెట్‌లో విద్యారంగానికి 21,389కోట్లు కేటాయించగా ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారని అన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ విద్య అభివృద్ధి చెందడం కష్టం అన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి బడ్జెట్‌లో ఆ ఊసు లేకుండా చేశారని అన్నారు. రూ.500ల కోట్లతో రాష్ట్రంలో యూనివర్సిటీల అభివృద్ధి సాధ్యపడుతుందా అని ప్రశ్నించారు. ఒక్కొక్క యూనివర్సిటీ అభివృద్ధికి రూ.350 కోట్లు అవసరం అని అన్నారు. మహిళా యూనివర్సిటీ, అగ్రికల్చర్, వెటర్నరీ, హార్టికల్చర్ యూనివర్సిటీలకు నిధులు కేటాయించలేదని అన్నారు. పాఠశాల విద్యారంగంలో ఖాళీల భర్తీ, మధ్యాహ్న భోజన నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు సరిపోవని అన్నారు. బడ్జెట్‌లో నిధుల శాతాన్నిపెంచి విద్యారంగాన్ని కాపాడాలని సతీష్ కోరారు.

# అన్ని రంగాలకు బడ్జెట్‌లో పెద్దపీట

**నడిగూడెం,జూలై25, (ప్రభాతవార్త) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యత కల్పించిందని, సరిపడా నిధులు కేటాయించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరువెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ అన్నారు. 2,92,159 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌లో ప్రజాపంపిణీ, ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య రంగం, నీటిపారుదల తదితర సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత కల్పించిందని అన్నారు. బడ్జెట్‌ల కేటాయింపుతో ఆయా రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చునని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ప్రకటించారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు కూడా సరిపడా నిధులను కేటాయించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ప్రజాపాలన బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదని అందరికి ఆమోదయోగ్యంగా ఉందన్నారు.

# మట్టపల్లి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**మఠంపల్లి జూలై 25 (ప్రభాతవార్త)**

హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని మఠంపల్లి పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల వి వరాలు, సిబ్బంది వివరాలు తెలుసుకొని ప్రెళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చిన బాధితుల కు సత్వరమే తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిషేధిత గుట్కాలు, మాదక ద్రవ్యాలు, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసు కోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బందిని సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని, డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. అనంతరం మట్టపల్లి వద్ద అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును పరిశీలించి మాట్లడుతూ చెక్ పోస్ట్ వద్ద వాహనాల ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అక్రమ రవాణాను అడ్డుకోవాలని అన్నారు. ఆయన వెంట కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ చరమందరాజు, మఠంపల్లి ఎస్‌ఐ వీరాంజనేయులు ఉన్నారు.



# ప్రజాపాలన బడ్జెట్

**నడిగూడెం,జూలై25, (ప్రభాతవార్త) :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాపాలన బడ్జెట్ అని సంక్షేమ రంగాలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేశారని మాజీ జడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఆమె మాట్లాడుతూ.. దళిత, బహుజన, గిరిజన మైనార్టీలకు వ్యవసాయం, విద్య, వైద్య, ఆరోగ్య రంగాలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేశారని అన్నారు. గత పది సంవత్సరాలలో సంక్షేమ రంగాలన్ని కుదే లయ్యాయని, ప్రస్తుత బడ్జెట్‌తో సంక్షేమ రంగాలకు న్యాయం జరుగు తుందని అన్నారు. బడ్జెట్ కేటాయింపుల పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అనడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌నే నిదర్శనం అని అన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**నడిగూడెం,జూలై25, (ప్రభాతవార్త) :**

మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుంచి కస్తూరిబా బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షం కురిస్తే గుంతలు, బురదమయంగా మారి పాదచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. మట్టిరోడ్డు కావడంతో కొద్దిపాటి చినుకులకు కూడా బురదమయంగా మారుతుంది. అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికీ రోడ్డు నిర్మాణం చేపట్టడంలో జాప్యం చేస్తున్నారు. నిర్మాణ పనులను ప్రారంభించి నెలలు గడుస్తున్నా ... రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ రహదారిగుండా పలు ప్రభుత్వ కార్యాలయాలకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వెళ్ళివస్తుంటారు. రోడ్డు బురదమయంగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# భద్రాది, ములుగు సరిహద్దులో జిల్లాలో ఎన్‌కౌంటర్

## -మావోయిస్టు అశోక్ అలియాస్ విజేందర్ మృతి

## -డీసీఎం డ్రైవర్‌గా పనిచేసిన అనంతరం మావోయిస్టులో చేరిన అశోక్

## -బుద్దారం గ్రామంలో విషాదం...

**గణపురం, జూలై 25, (ప్రభాతవార్త)**

భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా సరిహద్దులోని గుండాల మండలం దామరతోగు అడవుల్లో గురు వారం ఉదయం పోలీసులకు మావోయిస్టులు ఎదురెదురు కాల్పులు జరిగాయి. స్పెషల్ పార్టీ పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందాడు. బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమారి వీరస్వామి-రాజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురూ కాగా రెండవ కుమారుడు అశోక్ స్థానికంగా 7వ తరగతి చదువుకున్నాడు. మొదట డీసీఎం వ్యాన్ డ్రైవర్‌గా పనిచేసి అశోక్ కొంతకాలం తర్వాత జనశక్తి పార్టీలో సానుభూతి పరుడిగా పనిచేసిన 2017 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలోకి చేరి అజ్ఞాతంలోకి వెళ్లాడు. అశోక్‌కు ఇద్దరితో వివాహాలు కాగా ప్రస్తుతం వారు విడిపోయి వేరే ఉంటున్నారు. కాగా అశోక్ తండ్రి సంవత్సరీకం రోజునే మావోయిస్టు నేతగా ఎదిగిన అశోక్ మృతి చెందడంతో బుద్దారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తక్కువ నిధులతో నాణ్యమైన విద్య సాధ్యం కాదు

**కోదాడ (ప్రభాతవార్త):**



తక్కువ నిధులతో నాణ్యతా ప్రమాణాలు కలిగిన విద్యను అందించడం సాధ్యం కాదని టీపీటీఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షుడు బడుగుల సైదులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాటలే తప్ప చేతల లేవన్నట్టుగా విద్యారంగం పట్ల రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించిందన్నారు. నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రైవేటు రంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సి వస్తోందని, అరకొర నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన విద్య అందని ద్రాక్ష కానున్నదన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**కోదాడ (ప్రభాతవార్త):**



అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం తెల్లవారుజామున మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గణేష్ నగర్ వాకా కుటుంబ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రూ.8లకు కొని రూ.15లకు ఆంధ్రాలో విక్రయించేందుకు అక్రమంగా ఓ ఇంట్లో నిల్వచేసినట్లు పక్కా సమాచారం రావడంతో రూరల్ పోలీసులు చేరుకొని అక్రమంగా నిలువ ఉంచిన 26 బస్తాలు, 13 క్వింటాల రేషన్ పట్టుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దశ దిశ లేని బడ్జెట్: వేమూరి

**మునగాల (ప్రభాతవార్త):**

తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దశ దిశ లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలను చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్యారెంటీలను గంగలో కలిపేసే బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఆడపడుచులను, అవ్వ తాతలను, దివ్యాంగులను, దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు, బడ్జెట్‌లో మొండి చేయి చూపారని, కొత్తగా ఏర్పాటు చేసిన కులాల కార్పొరేషన్‌లకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు.

# ఆర్టీసి కండక్టర్ కుటుంబానికి ఈడిఐఎల్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రభాతవార్త- బాలసముద్రం:**

గత సంవత్సరం వరంగల్ 1డిపోలో కండక్టర్ విధులు నిర్వహించి సర్వీసులో ఉండి బ్రేయిన్ స్ట్రోక్‌తో చనిపోయిన ఆర్టీసీ కండక్టర్ పి.సంపత్‌కుమార్ స్టాఫ్ నెంబర్ 310757కి రావలసిన ఎంప్లాయిస్ డెత్ లైఫ్ ఇన్సూరెన్స్ ఫండ్ రూపాయలు 700100 అక్షరాల ఏడు లక్షల ఒకవంద రూపాయల చెక్కును గురువారం మధ్యాహ్నం డిపో మేనేజర్ కార్యాలయంలో డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు, కండక్టర్ సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం ఆఫీస్ సూపరిండెంట్ ఎమ్మెస్‌రెడ్డి, పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

: మున్సిపాల్ కమీషనర్



**హాలియా, ప్రభాతవార్త జూలై 25:.** వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అరోగ్య పరిస్థితులను తెలుసుకొని హాలియా మున్సిపాలిటీ కమీనర్ ఎమ్‌డీ మున్వర్ అలీ అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ కార్యా లయంలో జిల్లా కలెక్టర్ అదేశానుసారం ఫీవర్ సర్వే గురించి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హాలియా మున్సి పాలిటీలోని 12 వార్డులలో ఉన్న ఇంటింటికి వెళ్లి వారి యొక్క అరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఎవరికైన జ్వరం వచ్చినట్లైయితే వారికి వైద్య సిబ్బంది ద్వారా తగు వైద్య సేవలు అందించాలన్నారు. అదే విధంగా ప్రతి రోజు వారి వద్దకు వెళ్లి అరోగ్య పరిస్థిపై సమీక్షించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మెడికల్ అఫీసర్ రామకృష్ణ, సీహెచ్‌వో మోతీలాల్, సూపర్‌వైజర్ ప్రమీల, వైద్య సిబ్బంది టీఎంసీజీ వసంత్‌కుమార్, వార్డు అఫీసర్లు , ఏఎన్‌ఎంలు, అశా వర్కర్లు, అర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చెయ్యి: ఎస్‌ఎఫ్‌ఐ




**హాలియా, ప్రభాతవార్త జూలై 25:.** కేంద్ర ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చెయ్యి చూపించిందని దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయించాల్సిన నిధులను కేటాయించలేదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ అన్నారు. గురువారం హాలియాలో సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడూతూ గత బడ్జెట్‌లో ఇచ్చిన కేటాయింపుల ప్రస్తావన చేయకుండా ఉన్నత విద్యనుప్రైవేటు పరం చేసి, కార్పొరేట్‌కు ఊడిగం చేసేందుకు ఈబడ్జెట్ ఉందన్నారు. నూతన విద్యా ఇధానం 2020 అమలు అంటూనే కనీసం ఎస్‌ఈపీ ప్రస్తావించన బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. ఉన్నత విద్యా సంస్థలు కేంద్ర విశ్య విద్యాలయాలు అభివృద్ధి కోసం నిధ/లు ఇచ్చే యూజీసీకి భారీగా నిధులు కోతపెట్టారని, గత బడ్జెట్‌లో యూసీకి 5,360 కోట్లు కేటాయించగా క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. బడ్జెట్‌ను సవరించి విద్యాభివృద్ధి కోసం చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, జానీ, వర్షిత్, నాగరాజు, సంతోష్, చరణ్; పవన్, తదితరులు పాల్గొన్నారు.


## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలి

*చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త*

పెంగింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ గురువారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓకు విన్నవించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో కార్మికులకు వేతనాలు అందక ఇబ్బందులకు గురౌతున్నారని, వారి ప్రాణాలను సైతం అరచేతిలో పెట్టుకుని ప్రజలకు పారిశుద్య సేవలు అందిస్తున్నారన్నారు. వారి సేవలను పరిగణలోకి తీసుకుని వెంటనే పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిఓ నెం.51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు మాంగ్రడ శ్రీను, నరసింహా, రామచంద్రం, ఊట్కూరి రమేష్, భాగ్యమమ, పప్పు లింగస్వామి, యాదయ్య తదితరులున్నారు.



## అడపిల్లల అకృత్యాల నియంత్రణే షీ టీం లక్ష్యం



**హాలియా, ప్రభాతవార్త జూలై 25:.** ఒంటరి మహిళలు, యువతులు, విద్యార్థినులు, వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళలపై సమాజంలో జరుగుతున్న అకృత్యాలపైఅ వగాహన కల్పించి వాటిని నియంత్రించడమే షీ టీం లక్ష్యమని మిర్యాలగూడ షీ టీం ఎస్.ఐ. కోటేష్ అన్నారు. గురువారం హాలియాలోని నిర్మల పాఠశాలలో షీ టీం కార్యక్రమాలపై ఏఎస్‌ఐలు షరీఫ్, నందిపాటి ప్రభాకర్‌లతో కలిసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సమాజంలో అడపిల్లలు ఎదుర్కొంటున్న పలురకాల వేదింపులు, తదితర అకృత్యాలపై అపలో అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్‌కు డయల్ చేయడంతో పాటు ఉన్న చోటు నుండి తక్షణ సాయం పొందేందుకు వాట్సప్, షేస్‌బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందించి అపద నుండి కాపాడుకోవాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడడంతో పాటు తక్షణమే సహాయం అందుతుందన్నారు. రోజు రోజుకు అడపిల్లలపై జరుగుతున్న అగడాల నిరోదనపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారిని అప్రమత్తం చేయడమే షీ టీం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి స్థావరాలపై ముమ్మర దాడులు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 25 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నారాయణపురంలోని కొర్రతండా, బోటిమీది తండా, కడపగండి తండా గ్రామల్లో గురువారం విస్తృత దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ తండాల్లో నాటు సాయిరి తయారీ స్థావర్లాపై దాడులు చేసి కొర్ర దశరథ, కరంటోతు జాను, వాంకుడోతు శ్రీనులపై కేసులు నమోదు చేశారు. 6 లీటర్ల నాటు సారాయిని స్వాదీనం చేసుకున్నారు. ముడి సరుకులైన 10 కిలోల బెల్లంతో పాటు 400 లీటర్ల బెల్లం పానకంలను ధ్వంసం చేశారు. తయారీకి ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా నాటు సారాయి నిర్మూలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామన్నపేట ఎక్సైజ్ సిఐ బాలాజీనాయక్, ఎస్ఐ శంకర్, భువనగిరి సిఐ రాధాకృష్ణతో భువనగిరి, మోత్కూర్, ఆలేరు ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాల మహానాడు నల్లగొండ జిల్లా మీడియా అధ్యక్షులుగా బాలసైదులు



**కట్టంగూర్, జూలై 25,ప్రభాతవార్త** మాలమహానాడు నల్లగొండ జిల్లా మీడియా అధ్యక్షులుగా మండలకేంద్రానికి చెందిన గోగు బాలసైదులును నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సోషల్ మీడియా కన్వీనర్ నాగాటి జోసఫ్‌లు ఉత్తర్వులు అందజేశారు. ఈమేరకు నల్లగొండలో గోగు బాలసైదులుకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, కామర్ల నరేష్, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమళ్ళ వినోద్, రాష్ట్ర నాయకులు బోగరి అనిల్, జిల్లా విద్యార్థి అధ్యక్షులు చింతపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి నేతల ముందస్తు అరెస్టు

*కట్టంగూర్,జూలై 25, ప్రభాతవార్త*



జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయకుండా అసెంబ్లీని ముట్టడిస్తామన్న బిజెవైఎం నాయకుల ప్రకటనల నేపథ్యంలో గురువారం మండలంలోని బిజెపి నాయకులను కట్టంగూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా అరెస్టు అయిన బిజెపి మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, గున్నాల నాగరాజులు మాట్లాడుతూ నిరుద్యోగులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల నిరుద్యోగులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్య క్రమాలను చేపడుతామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, జిల్లా నాయకులు కోమటి భాస్కర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ఆంజనేయులు, ఒరుగంటి హరిబాబు, గుండు వెంకన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

## దాసరి లింగయ్య మృతికి టిపిసిసి నేత దైద సంతాపం

*కట్టంగూర్, జూలై 25,ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం గ్రామపంచాయతీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త దాసరి లింగయ్య మృతిచెందడంతో గురువారం టిపిసిసి నాయకులు దైద రవీందర్ సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలపార్టీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అబ్బగోని శ్రీనివాస్‌గౌడ్, వెంకన్నగౌడ్, దాసరి నాగరాజు, దాసరి లింగయ్య, దాసరి యాదయ్య, దాసరి సింహాద్రి,దండంపల్లి వెంకన్న, దాసరి సాయిలు, దాసరి చిట్టిబాబు, నరసింహ, దాసరి కుమార్, దాసరి మారయ్య, దాసరి రామ లక్ష్మయ్య, దాసరి ప్రశాంత్, దాసరి శ్రీకాంత్, దండంపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన ముఖేష్‌కు ఘన సన్మానము

*చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం ఎల్లంబావికి చెందిన కర్నాటి ముఖేష్ ప్రకృతి సిద్ధంగా రంగులతో తయారు చేసిన చీరను జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన సందర్భంగా గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం-2005 జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.




# ఏరుదాటేదాక ఓడ మల్లన్న..ఏరు దాటాక బోడి మల్లన్న

....నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ తీరు

...బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి

**చండూరు,25జులై,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆంధోళన చేసిన బిజెవైఎం కార్యకర్తలు, నిరుద్యోగులపై కాంగ్రెస్ నిరంకుశ వైఖరి విడనాడాలని భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఏరుదాటేదాక ఓడ మల్లన్న ,ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.గతంలో అధికారంలో ఉన్న కెసిఆర్ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా నోటిఫికేషన్లు ఇవ్వగా తెలంగాణ యువతను వెన్ను పోటు పొడిచి మోసం చేసిందని,నేడు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులకు అనేక రకాల హామీలు ఇచ్చి



అధికారంలోకి వచ్చాక మోసం చేసిందన్నారు.వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తా మని చెపిప ఏ ఒక్కటీ అమలు చేయడం లేదని,నిరుద్యోగులను అవమాన పరిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాన్ని బిజెపి ఖండి స్తోందన్నారు. 2లక్షల ఉద్యోగాలు,జాబ్ క్యాలెండర్ గురించి మర్చిపోయా రన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా బిజెవైఎం పోరాటాం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో మాజి యువ మోర్చా మండల అధ్యక్షులు అస్కాని శ్రీను,పేసర్ల హరీష్,సోషల్ మీడియా ఐటి సెల్ మెంబర్ నకిరేకంటి రఘుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దారుణంగా బంగారిగడ్డ రోడ్డు

...ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

**చండూరు రూరల్,25జులై,ప్రభాతవార్త:** చండూరు మండలం బంగారి గడ్డ గ్రామంలో రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉంది.గత రెండు మూడు సంవత్స రాలుగా గుంతల మయంగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు మారినా రోడ్ల పరిస్థితి మాత్రం మారడం లేదని, అధికారులు చూస్తున్నారు కానీ పట్టించుకోవడం లేదని వాపోయారు.ప్రాజెక్టు కొరకు



టిప్పర్లు నడవడంతో రోడ్డు ధ్వంసం అయ్యి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని, వర్షం వస్తే బురదమయంగా ఉండి ద్విచక్రవాహనాలు అదుపుతుప్పి కిందపడి వాహన చోదకులు గాయాలపావుతున్నారని అన్నారు.గత కొన్నేళులగా రోడ్డు విస్తరణ అంశం మరుగున పడుతూ వస్తుందని ఈ అంశంపై ప్రజా ప్రతినిధులు,అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

**పల్లె నరసింహ గ్రామస్తుడు:**



మా గ్రామానికి ఈ సమస్యనుండి విముక్తి కలిగిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నాం. ఇంకెన్నాళ్లు ఈ సమస్యతో బంగారిగడ్డ ప్రజలు అవస్థలు పడాలి,మా స్థానిక ఎమ్మెల్యే స్పందించి మా ఊరు రోడ్డు త్వరగా బాగుచేయించాలని కోరుతున్నాను. మా గ్రామం నుండి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాం. త్వరగా మమ్మల్ని ఈ సమస్యనుండి విముక్తి చేయాలని బంగారిగడ్డ ప్రజానీకం కోరుతుంది.

# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టులా

..బిజెవైఎం ఓయు జెఏసి

**చింతపల్లి,25జులై,ప్రభాతవార్త:** జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి,నిరుద్యోగ భృతి చెల్లించాలి,గ్రూప్ 2 పోస్టుల పెంపు,తదితర నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి పిలుపు సమాచారంతో చింతపల్లి మండలంలోని బిజెవైఎం ,బిజెపి నాయకులను గురువారం అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని,నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని నమ్మబలికి ఉచిత హామీల పేరుతో యువతను,తెలంగాణ ప్రజలను మాయమాటలు చెప్పిగద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి పోరాటాలను అక్రమ అరెస్టులతో నిలువరించాలనే ఆలోచన అరచేతిలో సూర్యుడిని ఆపడం లాంటిదని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు న్యాయం చేసే వరకు



న్యాయం జరిగేవరకు నిరుద్యోగుల పక్షాన పోరాటానికి సిద్ధమన్నారు.అరెస్టు అయినవారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్,గజ్జె అభినవ్,కుందేళ్ల శ్రీశైలం,ముగిలమోని మల్లేష్,ముగిలమోని రవి,పాలకుల రాజు,గడ్డి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో షూజ్, సాక్స్ అందజేత

**బీబీనగర్, జూలై 25 ప్రభాతవార్త** బీబీనగర్ మండలం పడమటి సోమారం, వెంకిర్యాల, మక్త అనంతారం గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలోని 83 మంది విద్యార్థులకు సన్‌రైజెస్ చారిటబుట్ ట్రస్టు, ఎన్ఎఫ్‌సి నగర్, ఘట్కేసార్‌కు వారి సంయుక్త ఆధ్వర్యంలో షూస్, సాక్స్, బెల్టులు, టై తదితర వస్తువులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రస్టు సభ్యులు వై.సుందర్‌రావు, ఎం.శ్రీకాంత్, ఎ.వీరారెడ్డి, జి.బంగారుబాబు, టి.కృష్ణ, అనిల్‌కుమార్ సింగ్, బి.ప్రభాకర్‌రెడ్డి, అరుణ, ప్రధానో పాధ్యాయులు జి.రంగయ్య, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, పి.శ్రీనివాస్, డి.అలివేలు మంగ, డి.నాగలక్ష్మి, ఎస్. హేమలత తదితరులున్నారు.



# గోపాలమిత్రల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

**కట్టంగూర్, జూలై 25,ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొం దించిన రాష్ట్ర కమిటీ లెటర్‌హెడ్ పోస్టర్‌ను గురువారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆవిష్క రించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో సేవలందిస్తున్న గోపాలమిత్రల సమస్యల పరిష్కారానికై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, సలహాదారులు శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్,ఉపాధ్యక్షులు కేశవులు, యాదయ్య, శివ, సహాయ కార్యదర్శి లు రమేష్,మొగులాజీ, రామస్వామి, అశోక్, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


..ఎస్ఐ యాదయ్య



**చింతవల్లి,25జులై,ప్రభాతవార్త:** మండలంలో ఎడతెరిపిలేకుండా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య పిలుపునిచ్చారు. గత 5 రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని,ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.మరో 2 మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చెట్లకింద,విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడవద్దని సూచించారు.ప్రయాణ సమయంలో రోడ్లు వంతెనలు తెగిపోయినా రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. వాగులో నీరు అధికంగా ప్రవహించే సమయంలో వాగును దాటే ప్రయత్నం చేయకూడదన్నారు.పాత పాడుబడ్డ ఇండ్లలో నివసించరాదని,పాడుబడ్డ బావులవద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.వరదలవల్ల ఇబ్బంది ఉంటే లేదా ఏదైనా ప్రమాదం సంభవిస్తే 100 డయల్,లేదా 8712670230కు సమాచారం అందించాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు.

# బాదిత కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

**రామన్నపేట, జూలై25 ప్రభాతవార్త**



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మిర్యాల రామకృష్ణ ఇటీవల అకాల మరణం చెందగా ఆ కుటుంబానికి భరోసా కల్పించడానికి మానవతా దృక్పదంతో సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రరవీందర్‌రెడ్డి గురువారం బాదిత కుటుంబానికి 25వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రాపోలు నరసింహ మాట్లాడుతూ బాదిత కుటుంబానికి అండగా గ్రామస్తులు మేమున్నామంటూ ముందుకు వచ్చి అండగా నిలబడటం ప్రతీ గ్రామానికి స్పూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎం.పి.టీ.సిలు పున్న వెంకటేష్, బడుగు రమేష్, గోశిక చక్రపాణి, బండ శ్రీనివాస్‌రెడ్డి, కూనూరు ముత్తయ్య, ఏళ్ళ మధుసూధన్‌రెడ్డి, సాయిని శేఖర్, పగుడాల శివగణేష్, రాపోలు రమేష్, జెల్లా లక్ష్మీనారాయణ, తాటి బిక్షపతి, రాపోలు స్వామి, రాపోలు చెన్నయ్య, పున్న వేణు, మూడుదుడ్ల రమేష్, కొంగరి సాంబయ్య, పున్న భద్రాచలం, పున్న శ్రీనివాస్, దోర్నాల శ్రీరాములు, కూనూరు రమేష్, పగుడాల పరంధాములు పాల్గొన్నారు.

# రైతులు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** సహకరా పరపతి సంఘం అందించే వ్యవసాయ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం చైర్మెన్ కొప్పుల నిరజన్ రెడ్డి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొసైటీలో సభ్యత్వం కలిగిన రైతులకు ఎకరాకు రూ.45వేలు సహకార బ్యాంకు ద్వారా రైతు రుణాలు పొందవచ్చు నన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.






# ఆగస్టు 15 వరకు అన్ని పనులు పూర్తి కావాలి





**జీవితంలో ముఖ్యమైన సమయాన్ని వృధా చేయకూడదు**

**ప్రైవేటుకు ధీటుగా 10 కి 10 సాధించాలి**

**విద్యార్థులతో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

*నార్కట్‌పల్లి, జులై 25 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆయా పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పర్యవేక్షణలో జరిగే విధంగా ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అన్ని పాఠవాలల్లో కూడా జరుగుతున్న వంట గది, టాయిలెట్లు,డైనింగ్ హాల్ , తరగతి గదుల మరమ్మత్తుల పనులను ఆగస్టు 15 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని యల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తుల పనులను పరిశీలించి వివరాలను ప్రధాన ోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో సరిపడ తరగతి గదులున్నాయని, గత సంవత్సరం 25 మందికి గాను 22 మంది విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించగా 9.2 అత్యధిక జి.పిఏను సాధించామని,జాతీయ రహదారికి ఆనుకుని ఉండడం వల్ల పాఠశాల ప్రహరీ ఎత్తును పెంచాలని తద్వారా ధ్వని కాలుష్యం తగ్గడంతో పాటు జులాయిల చొరబాటును అడ్డుకోవాలని, అదే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా సెక్యూరిటీని పెంచాలని పాఠశాలకు ఆనుకుని ఉన్న స్థలాన్ని చదును చేయడంతో ఆటస్థలంగా వినియోగించు కోడానికి వీలుండేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలెక్టరుకు తెలిపారు.మొదటి విడతలో ప్రస్తుతం జరుగుతున్న పనులను పూర్తి చేశాక రెండవ విడతలో సమస్యల పరిష్కారంతో పాటు మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.డిజిటల్ విధానం ద్వారా పదవ తరగతి విద్యార్థులకు పాఠాలను బోదిస్తున్న తీరును ఆయన పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.ప్రైవేటుకు ధీటుగా 10 కి పది జి.పి.ఏ సాధించడానికి విద్యార్దులు ఉపాధ్యాయులు కష్టపడాలని ,పాఠశాలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తామని అన్నారు .మనిషి జీవితంలో 22 సంవత్సరాల వయసే వచ్చేవరకు చాలా ముఖ్యమైన సమయమని ఈ సమయాన్ని ఎట్టి పరిస్థితుల్లో వృధా చేయకూడదని , కష్టపడి చదవాలని సూచించారు.కార్యక్రమంలో డిఆర్‌డిఓ , మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, పంచాయితీ రాజ్ ఈఈ భూమన్న, డిఈ మహేశ్, ఎంపిడిఓ ఉమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*చిట్యాల, జులై 25,ప్రభాతవార్త:*

చిట్యాల మున్సిపాలిటీలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతాపార్టీ నాయకులు గురువారం పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో చిట్యాల పట్టణం గ్రామీణ ప్రాంతంలో బిజెపికి అధికార కాంగ్రెస్ పార్టీకి పోట పోటీగా ఓట్లు వేసి ప్రజలు ఆదరించారని అన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ జెడ్పిటిసి ఎంపిటిసి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నాయకులు కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెల్ల శ్రీను, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఈడుదల మల్లేష్, బొడిగె లక్ష్మయ్య,



కన్నెబోయిన మహాలింగం, చికిలంమెట్ల అశోక్, అంతటి వెంకటేష్, గుండాల నరేష్‌గౌడ్, పాల రవివర్మ, నాగచారి, ఆకుల వెంకన్న, పీక వెంకన్న, రాహుల్ తదితరులున్నారు.

## ఫోటో గ్రాఫర్ల నూతన కార్యవర్గం ఎంపిక

*చిట్యాల, జులై 25,ప్రభాతవార్త:*



చిట్యాల మండలం ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. చిట్యాల మండలం నూతన అధ్యక్షునిగా దేవనబోయిన సైదులు ప్రధాన కార్యదర్శిగా కూరాకుల సుధీర్, కోశాధికారిగా చొప్పర లింగస్వామి, కుటుంబ భరోసాధిగా చిలుకూరు కృష్ణలను ఎన్నుకున్నారు. సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏళ్ళ బయన్న, సహాయ కార్యదర్శి ముస్పా సుఖేందర్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుగా గాలి యాదగిరి, మెండే నరసింహ, ఉపాధ్యక్షుడిగా బయ్యా రవి, సిలివేరి పరమేష్, పబ్బు సత్తయ్య, రామోజు నరేష్, సహాయ కార్యదర్శి జిట్టా నరేష్, కార్యవర్గ సభ్యులుగా గుండాల ఉపేందర్, పంగారెక్క ప్రణయ్, అవిశెట్టి మల్లేస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా వివరించాలి

**కేతేపల్లి, జులై 25, ప్రభాతవార్త:** కేతెపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుండ్ల సాయన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సర్పంచ్, ఎంపీటీసీలు ప్రతి గ్రామంలో గెలిపించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో క్రియాశీల సభ్యత్వంలు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా వివరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జాని, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం వేంగోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు అయితగోని అనిత, చెరుకు రోషయ్య, రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గోపనబోయిన కృష్ణ, మహిళా మోర్చా జిల్లా నాయకులు సమ్మెట విజయలక్ష్మి, పద్మ ఉన్నారు.



## మూసి కుడి కాలువ ద్వారా పంటపొలాలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, జులై 25, ప్రభాతవార్త:** మూసి కుడి కాలువ ద్వారా పంటపొలాలకు గురువారం నీటిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందిస్తామన్నారు. ప్రతి ఎకరానికి నీరు అందజేయడమే లక్ష్యమన్నారు. నీటి విడుదలతో ఆయకట్టు రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారని మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, ప్రాజెక్టు ఎస్, ఈఈ, డిఈ, ఏఈ, ప్రజాప్రతినిధులు, కేతేపల్లి, నకిరేకల్ మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

**ఉద్యమ నాయకులు ఎస్.కె చాంద్**

**రామన్నపేట, జూలై25 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారులను విస్మరించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ప్రస్తుతం జరుతుగున్న అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అదక్షులు ఎస్.కె చాంద్ కోరారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే గత ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే ఎత్తలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పి ఆరు గ్యారెంటీలలో చెప్పిన విధంగా గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, జార్ఖండ్ ప్రభుత్వం ఉద్యమకారులకు అందిస్తున్న మాదిరిగా గుర్తింపు కార్డులను, 250 గజాల ఇంటిస్థలం, 25రూపాయల పెన్షన్‌లతో పాటు మిగిలిన రాయితీలను తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులకు అందజేయాలన్నారు.

## వెంకయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, జులై 25 ప్రభాతవార్త*



మండలం లోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన వెంకయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అరి ్పంచారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు

- రూ.లక్ష లోపు రైతులకు రూ.296 కోట్ల రుణమాఫీ
- రైతులకు సరిపడు యూరియా సిద్ధం
- వానాకాలం పంటలో 5.50 లక్షల ఎకరాల సాగు అంచనా
- జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి



*నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన మండల వ్యవసాయ అధికారి జావేద్‌తో కలిసి స్థానిక జయలక్ష్మి, పద్మ, అరవింద్, అక్షయ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను, నిల్వలను పరిశీలించి స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులకు పలు సూచనలు ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వానాకాలం పంటలో 5.50 లక్షల ఎకరాలసాగు అవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. వరిపంట 4.52 లక్షల ఎకరాల్లో, పత్తి పంట 90 వేలు, జిలుగ 4 వేలు, కంది 971 ఎకరాలు, పెసర్లు 9వేలఎకరాల్లో సాగు అవుతుందని అంచనాలు వేసినట్లు పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ప్రస్తుతానికి 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధంగా ఉందన్నారు. డీఏపి 3024 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 14,109 మెట్రిక్ టన్నులు, ఎంసిపి 723 మెట్రిక్ టన్నులు, ఎస్ఏఎస్ ్ర 775 మెట్రిక్ టన్నులు ఉందని, వ్యవసాయానికి సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎరువుల దుకాణాల యజమానులు నిబంధనల మేరకు క్రయవిక్రయాలు జరపాలన్నారు. ప్రతిరోజు అమ్మిన, దిగుమతి చేసుకున్న వివరాలను రికార్డులో సక్రమంగా నమోదు చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరకు మించి అధికంగా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులుకూడా ఎరువులను కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. తప్పనిసరిగా రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రశీదు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మోతె, తిరుమలగిరి మండలాల్లో నకిలీ విత్తనాలు గుర్తించి దానికి సంబంధించిన వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణం తీసుకున్న 56,270 మంది రైతులకు రూ.296 కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. ఆధార్, బ్యాంకు అకౌంట్లలో కొన్ని తప్పిదాల వల్ల అర్హులైన కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రుణమాఫీ కాని రైతులు మీ ఆధార్ కార్డ్ తీసుకొని సమీప వ్యవసాయ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. అప్పుడే ఎందుకు రుణమాఫీ కాలేదో అన్న విషయం తెలుస్తుందన్నారు. 13 నుండి 59 సంవత్సరాలు నిండి పట్టా పాస్‌పుస్తకం పొందిన ప్రతి ఒక ్క రైతు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆయన వెంట ఏవో జావిద్, ఏఈవోలు, వివిధ ఫర్టిలైజర్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం, మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

- పట్టుబడితే శిక్ష తప్పదు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

*నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త*



పిడిఎస్ బియ్యం, మాదక ద్రవ్యాలు క్రయ విక్రయాల వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా ఎస్ీ ్ప సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరించారు. గురువారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌ను అకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పిడిఎస్ బియ్యం, గుట్కాలు, గంజాయిరవాణాను అరికట్టడం కోసం పకడ్బందీగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సరిహద్దు చెక్ పోస్టులను సైతం పటిష్టపరిచినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల రవాణాపై నిరంతరం నిఘా పెట్టడంతోపాటు పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నేటి యువత కూడా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లలో సిబ్బంది కొరత ఉన్నట్లు విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకురాగా నూతన నియామకాలు చేపట్టగానే సిబ్బంది కొరత ఉన్న పోలీస్ స్టేషన్లను గుర్తించి భర్తీ చేస్తామన్నారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగారు. ఆయన వెంట కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి, హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్, ఏఎస్ఐ సైదులు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# అనుమతులు లేని ఆస్పత్రుల సీజ్

*నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త*



అనుమతులు లేని నిబంధనలు పాటించని నేరేడుచర్లలోని రెండు ఆస ్పత్రులను జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం ఆదేశానుసారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని గురువారం తనిఖీ చేసి సీజ్ చేశారు. నేరేడుచర్లలో శ్రీఅమ్మ హాస్పటల్, శ్రీసాయి శ్రీనివాస ఆస్పత్రులను తనిఖీ చేసి హాస్పటల్ రిజిస్ట్రేషన్, ఫార్మసీ, ల్యాబ్ టెక్నిషియన్, డ్యూటి డాక్టర్స్ గురించి పరిశీలించారు. ఈ ఆస్పత్రిలో డాక్టర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నిషియన్, నిర్వహిస్తూ ఇన్ పేషెంట్‌లకు నియమ నిబంధనలు పాటించకుండా చికిత ్స చేస్తున్నందున సీజ్ చేసినట్లు వైద్యాధికారి నాగిని తెలిపారు. ఆస్ప త్రులను నిర్వహించే ప్ర తి ఒక్కరు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి అనుమతులు తీసుకొని రోగులకు చికిత్సలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ జిఎం.నర్స య ్యలు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

*త్రిపురారం,25జులై,ప్రభాతవార్త:*



ప్రస్తుత వానాకాలం సీజన్‌లో గ్రామాల్లో సీజనల్ ,అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇన్చార్జ్ ఎంపిడివో విజయకుమారి అన్నారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు గురువారం స్థానిక మినీ గురుకుల పాఠశాలను వైద్య ఆరోగ్య సిబ్బందితో సందర్శించి పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్య నిర్వహణ ,విద్యార్థినిలకు అందిస్తున్న మెనూ,రిజిస్టర్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట ్లాడుతూ జ్వర సర్వేలో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా ఇంటింటికి తిరిగి జ్వర పీడితులకు త్వరితగతిన ప్రభుత్వ వైద్యం అందేలా చూడాలన్నారు.ఉద్యోగులు విధులపట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు.అదేవిదంగా మాతా శిశుసంరక్షణ పథకం కింద లబ్దిదారులగృహాలను సందర్శించి గర్భిణీస్త్రీలు, బాలింతలు వైద్య ఆరోగ్య శాఖ,అంగన్వాడీల ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.క్షయ,కుష్టువ్యాధిలాంటి సంక్రమతి వ్యాధులు,మధుమేహం,అధిక రక్త పోటు,క్యాన్స రన లాంటి అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్య సేవలను అందించాలన్నారు.స్థానికంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడి పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు.ఆమె వెంట ఇన్చార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్,వైద్య ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,తదితరులు ఉన్నారు.

# సేద్యం చేస్తున్న దళితులకి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

గత 60 సంవత్సరాలుగా హన్మాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని సేద్యం చేస్తున్న 14 ఎస్సీ కుటుంబాలకకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హన్మాపురం గ్రామానికి చెందిన దళితులు, భూమి సాగు దారులు, స్థానిక సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహతో కలిసి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ, సాగుదారులు పాల్గొన్నారు.

# సభ్యత్వాల మోజులో ఉపాధ్యాయులు



..అటకెక్కిన సర్కార్ చదువులు
...బడి తెరవక నాలుగు పొద్దులు
..కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌ల అనుమతి లేకుండా విధులకు డుమ్మా
...సభ్యత్వ నమోదు సర్కారి డ్యూటీనా..
...పని వేళ్లల్లో ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వ నమోదు సఖ్యతమేనా...
..సంఘాల సభ్యత్వాలపై ఉన్న శ్రద్ధ బడిపై లేకపాయే
..ఇష్టానుసారంగా విధులకు డుమ్మా కొట్టినా పట్టించుకునేవారేరీ...

***చింతపల్లి,25జులై,ప్రభాతవార్త:***

అసలే సర్కారు బడుల్లో చదువు అంతంత మాత్రమేనని ముద్ర పడిపోయింది. ఇందులో చదువు చెప్పే ప్లా పిల్లలేమో కార్పోరేట్ పాఠశాలల్లో ఖరీదైన చదువులు చదివి సాఫ్ట్‌వేర్‌లు, ఇంజనీర్లు, డాక్టర్లుగా విదేశాలకు వెళుతుంటే సర్కారు బడిలో పేదింటి బిడ్డలకు చక్కనైన చదువు చెప్పే ఉపాధ్యాయులు రూ. లక్షల్లో ప్రజా ధనాన్ని జీతాలుగా తీసుకుంటూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్ది అలసిపోయి సంఘాల సభ్యత్వాలు చేసుకునే పనిలో బిజీగా మారిపోయిన విధానం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో వేగంగా జరుగుతోంది. చింతపల్లి మండలంలో ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో భాగంగా కొందరు ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొట్టి కార్లలో పదుల సంఖ్యలో చెట్టపట్టాలు వేసుకొని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల పర్మిషన్‌లు తీసుకోకుండా విద్యావ్యవస్థలో తమ గుర్తింపుకోసం పాకులాడుతూ ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వ నమోదు పేరుతో ఊర్లుపట్టుకు తిరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. తాను చెడ్డ కోతి వనమెల్లా చెడగొట్టినట్లు వీరు చెడింది కాక ఇతర ఉపాధ్యాయులతో గంటల తరడడి ముచ్చటిస్తూ వారి విలువైన సమయాన్ని కూడా ఖతం చేస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి అందరికీ చిరాకు తెప్పిస్తోంది. పైగా వాళ్లు వెళ్లిన పాఠశాల పిల్లలకు సైతం ఆటంకంగా మారారనే టాక్ వినిపిస్తుంది. పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన సమయంలో సభ్యత్వాల పేరుతో ఉపాధ్యాయ సంఘాల అభివృద్ధే ధ్యేయంగా ఉపాధ్యాయులను సంఘాలలో చేర్చడానికి ఎలా పోటీపడుతున్నారో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చడానికి అన్ని సంఘాలు కలిసి పోటీ పడాలని కొందరు విద్యావేత్తలు సూచిస్తున్నారు. చింతపల్లి మండలంలో ఉపాధ్యాయుల సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాలు గత రెండు రోజులు జోరుగా కొనసాగాయి. పాఠశాలలు తిరుగుతూ సభ్యత్వాల నమోదు చేస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు సెలవులు పెట్టి ,మరికొందరు సెలవులు పెట్టకుండా తిరుగుతున్నట్లు తెలుస్తోంది. కానీ నర్సింహాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించే ఒక ప్రధానోపాధ్యాయుడు గత 4 రోజులుగా పాఠశాల విధులకు హాజరు కాకుండా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అనుమతి లేకుండా , పాఠశాలలకు తాళాలు వేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాలలో తిరగడం గమనార్హం. ఈ పాఠశాలలో గతంలో 8 మంది విద్యార్థులు ఉండగా, పాఠశాల ప్రారంభంలో 5 మంది పిల్లలకు ఒక్కడే ప్రధానోపాధ్యాయుడు. ఈయన విధులకు రాకపోవడంతో ముగ్గురు పిల్లలకు చేరింది. ఈయనే ఎప్పుడు వస్తాడో తెలియక ఇద్దరు పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారు. వున్న ఒక్క పిల్లవాడు పాఠశాలవైపే చూడటంలేదు. అంతేకాందండోయ్...గతంలో ఈ సారువారు రాయనిగూడెం గ్రామంలో విధులు నిర్వహించేటప్పుడు 24మంది విద్యార్థులు ఉండేవారు. 2 సంవత్సరాలలోపే పాఠశాలకు ఒక్క పిల్లవాడిని కూడా రాకుండా భ్రష్టు పట్టించాడని తెలుస్తోంది. అందుకే ఈ పాఠశాలను కూడా అలాగే మూసేసే కార్యానికి శ్రీకారం చుట్టారనిపిస్తోంది. మారుమూల గ్రామం మనల్ని అడిగేవాడెవడు...మన దగ్గరకు వచ్చేవాడెవడు... అన్నట్టు ఇష్టారాజ్యంగా విధులకు డుమ్మాలు కొట్టి లక్షల్లో జీతాలు తీసుకుంటున్నాడు. ఇట్టి విషయంపై గడియగౌరారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌ను వివరణ కోరగా, గత నాలుగు రోజులుగా సోమ, మంగళ, బుధవారం హాజరు కానట్టు నాకు ఎటువంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు, గురువారం రోజు మాత్రమే లీవ్‌లెటర్ గ్రూప్‌లో పెట్టాడు. నాకు కాల్ చేసి సమాచారం ఇవ్వలేదు. నాకు ఒక్కరోజు ముందు సమాచారం ఇస్తు నేను ప్రత్మామ్నాయంగా పాఠశాలకు వేరే ఉపాధ్యాయుడిని పంపించే అవకాశం ఉండేదని చెప్పడం కొసమెరుపు. ఇప్పటికైనా జల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో ఇలాంటి ఉపాధ్యాయులను క్రమశిక్షణలో పెట్టి విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని మండల ప్రజలు, విద్యార్థి సంఘాలు ,విద్యావేత్తలు కోరుతున్నారు.

**సంఘాల రాజకీయం:**

ఇదిలా ఉంటే ఉపాధ్యాయ సంఘాలు ఏర్పడ్డ తరువాత విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్నా పదుల సంఖ్యలో రాజకీయ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఫోన్లు చేసి జిల్లా ,మండల విద్యాధికారుల చేతులు కట్టేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ,జిల్లా విద్యాధికారి, ప్రజా ప్రతినిధులు నిబంధనలను సక్రమంగా అమలు జరిగేలా సీరియస్ చర్యలు తీసుకునేంతవరకు జిల్లాలో గాడితప్పిన విద్యావ్యవస్థను సరి చేసే పరిస్థితి లేదని పలువురు సామాజిక, విద్యావేత్తలు అంటున్నారు.

## కొండమల్లేపల్లి వర్గపోరుపై మీడియాలో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవాలు

-కొండమల్లేపల్లి మండలంలో పాత కొత్త అనే తేడా లేకుండా ఎమ్మెల్యే అందరికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు
- ఎటువంటి విబేధాలు లేకుండా ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో కొండమల్లేపల్లి మండల అభివృద్ధికి కృషి
- వర్గ విభేదాలు కేవలం మీడియా సృష్టి మాత్రమే నిజ నిజాలు తెలుసుకొని వాస్తవాలు ప్రసారం చేయడం మీడియా బాధ్యత
- ఎమై్మల్యే బాలు నాయక్ అడుగు జాడల్లో కాంగ్రెస్ శ్రేణులు అందరం కలిసి కట్టుగా పనిచేస్తున్నాం
- మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ అడుగజాడల్లో కా ంగ్రెస్ శ్రేణులు అందరం కలసి కట్టుగా పనిచేస్తున్నాం
- మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి జూలై 25 ప్రభాతవార్త** మండల కా ంగ్రెస్‌లో వర్గ విభేదాలు ఉన్నాయని ఒక మీడియా ఛానల్‌లో వచ్చిన వార్తలు అవాస్తమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొంత అనారోగ్య కారణాల వల్ల ఇటీవల జరుగుతున్నటు వంటి రైతు రుణమాఫీ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని ఈ విషయం ఎమ్మెల్యే బాలునాయక్‌కు కూడా తెలుసు నఅఇ, కానీ తన భర్త దూదిపాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ కార్యక్రమాని ్న దగ్గరుండి పర్యవేక్షించారని తమ అనుచరుల, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసారని తెలిపారు. కానీ వాస్తవాలు తెలుసుకోకుండా ఒక మీడియా ఛానల్‌లో కా ంగ్రెస్ పార్టీలోకి కొత్తవారు రావడం వల్ల పాత వారికి మర్యాద ఇవ్వడం లేదు. వర్గపోరు నడుస్తుంది అనే కథనాల ప్రసారం చేశారని అందులో ఏ మాత్రం నిజం లేదు అని తెలిపారు. కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో పాత వారు, కొత్త వారు అనే భేదం లేకుండా సమిష్టి కృషితో అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, పార్టీ కార్యక్రమాలు కలిసి ముందుకు తీసుకపోతామని అంతే కాకుండా మా కార్యకర్తలకు, నాయకులకు అందరికి అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన వేళలో అండగా ఉంటున్నామని, కొందరు మాపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని ఉపేక్షించబోమని తెలిపారు.



# రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆగస్టు 5వరకు ఛాన్స్..**
**పాతవారికి యథాతథం..**
***డిండి, జూలై 25,ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకాన్ని తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించింది. అందులో భాగంగా రైతు బీమాకు అవసరమైన ప్రీమియం చెల్లించేందుకు నిధులు కేటాయించింది. రైతు బీమా పథకం వల్ల కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తు లేదా ఏ ఇతర కారణాల వల్ల నైనా మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకుండా ఉం డేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. రైతు బీమా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబానికి బీమా సొమ్ము రూ.5 లక్షలు ప్రభుత్వం అందజేస్తుంది. రైతుపై ఎలాంటి భారం పడకుండా ప్రభుత్వమే రైతు బీమా ప్రీమియం చెల్లించనుంది.

**నూతన పాస్‌బుక్కులు వచ్చిన వారికి ఛాన్స్....**

జిల్లాలో ప్రస్తుతం రైతు బీమా పథకం కింద అర్హులైన వారు 3లక్షల మందికి ప్రభుత్వమే రైతు బీమా ప్రీమియాన్ని చెల్లిస్తుంది. జిల్లాలో కొత్తగా 30వేల మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయి. వీరంతా రైతు బీమా పథకం కోసం ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తు




చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఈ బీమా పథకం కింద అర్హులైన 3లక్షల రైతులకు యథావిధిగా ప్రభుత్వమే రెన్యూవల్ చేసి బీమా ప్రీమియాన్ని చెల్లించనుంది. కొత్త పాసుపుస్తకాలు ఉన్న వారితో పాటు జిల్లా వ్యాప్తంగా మరో 6వేల మంది వరకు బీమా పథకం కోసం దరఖాస్తు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వీరు కూడా వచ్చే నెల 5వ తేదీలోగా రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. కొత్తగా బీమా కోసం దరఖాస్తు చేసుకునే రైతులు రైతు బీమా దరఖాస్తును పూర్తిచేసి పాసుపుస్తకం జీరాక్స్. ఆధార్‌కార్డు, నామిని పేరు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ సంబంధిత అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. అదే విధంగా నామినీ పేరు మార్పు చేయాలనేకునే వారికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది.

ఐదు ఎకరాల్లోపు రైతుల గుర్తింపు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి కొత్తగా బీమా చేసుకునే రైతుల కోసం నూతన ఆలోచనకు శ్రీకారం చుట్టింది. 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సన్న కారు రైతులను గుర్తించి వారి నుంచి కచ్చితంగా రైతు బీమా కోసం దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. స్థానికంగా ఉండని రైతులు, వలస వెళ్లిన రైతులను గుర్తించి వారి ద్వారా రైతు బీమా దరఖాస్తులు చేయించాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎఓ నాగేశ్వర్**

నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు, గతంలో రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోని రైతులు ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఆయా గ్రామాల ఏఈఓలకు అందజేయాలని డిండి మండల వ్యవసాయాధికారి నాగేశ్వర్ వెల్లడించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

# కార్గిల్ వీరులను విస్మరించడం సిగ్గు చేటు

## కార్గిల్ వీరులను విస్మరించడం సిగ్గు చేటు

## -బిజెవైఎం రాష్ట్ర అధికారప్రతినిధి అభి

*మిర్యాలగూడ, జూలై 25 ప్రభాతవార్త*

కార్గిల్ విజయ్‌దివస్ రోజు అమరవీరుల త్యాగాలను విస్మరించడం సిగ్గుచేటని బిజెవైఎం రాష్ట్ర అధికారప్రతినిధి చిల్లంచర్ల అభి అన్నారు.కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్లో పాల్గనకుండా గురువారం బిజెవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూమాట్లాడారు. ప్రభుత్వానికి అరెస్ట్‌లపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగ సమస్యల పరిష్కారంపై లేదన్నారు. పాకిస్తాన్ చొరవబాటుదారులను అడ్డుకోవడంలో ప్రాణత్యాగంచేసిన కార్గిల్ అమరవీరులకు ప్రభుత్వం అధికారికంగా నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకుఇచ్చిన హామీలను అమలు చేసే వరకు యువ మోర్చా అధ్వర్యంలో అందోళనలు



అపేదిలేదన్నారు. మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్, పట్టణ ప్రధానకార్యదర్శి మేడి నవీన్, పట్టణ ఉపాధ్యక్షులు చిత్రాల అజయ్, పట్టణ ఉసాధ్యక్షులుమోదాల అశోక్, పట్టణ కార్యదర్శి అక్షయ్‌లున్నారు.

# ఆశాజనకంగా లేని కేంద్ర బడ్జెట్

## -ముందు చూపుతో ఉన్న ర్త్రాష బడ్జెట్

## -కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్

*రాజాపేట ప్రభాతవార్త:*

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఆశాజనకంగా లేదని, ముందు చూపుతో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని, ముఖ్యంగా బీజేపీ 10 ఏళ్ల అధికారంలో ఉండి రాజాపేట మండలంలో ఏ ఒక్క ప్రత్యేక నిధులు తెప్పించలేదని, మండల లీడర్లు మాత్రం గొప్పలు చెప్పున్నారన్నారు. కేంద్ర మంత్రి గాని రాజ్యసభ సభ్యుడు దేశంలో ఎక్కడైనా నిధులు ఇవ్వచ్చని, ఇప్పటికైనా పార్టీలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ డిప్యూటీ సీఎం విక్రమార్క ముందు చూపుతో తెలంగాణ ప్రజలకు అన్ని విధాల అన్ని కులాలకు, మతాలకు అతీతంగా ఉన్నదన్నారు. రాబోయే రోజుల్లో యువతకు మేలు జరుగుతుందని, రాష్ట్ర బడ్జెట్ పట్ల రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యే కుంభం చిత్రపటానికి పాలాభిషేకం

*వలిగొండ ప్రభాతవార్త:*



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి వేములకొండ రైతులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత 20 రోజుల నుండి తన సొంత నిధులతో పెద్దకాలువ పూడిక తీత, గుర్రపు డేక్క ఆకును తొలగించి పెద్ద చెరువుకు నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సామ రాంరెడ్డి, నీరజరెడ్డి, ఎండీ.రాసూల్, పులిపల్పుల రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రిలో నిలిచిన టెండర్లు

*వలిగొండ ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరిలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో 2024-25 సంవత్సరం వివిధ వస్తువులు అమ్ముటకు, సేకరించుటకు గురువారం టెండర్లు దేవాదాయ ధర్మదాయ శాఖ భువనగిరి నిర్వహించగా తలనీలాల సేకరణ, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పల సేకరణ, షేడ్స్, వసతి గదుల నిర్వాహణకు టెండర్‌లో ఎవరు పాల్గొనక పోవడంతో వాయిదా వేయడం జరిగినట్లు దేవాలయ ఈవో సల్వారి మోహన్‌బాబు తెలిపారు.

## మాదిగల మహా ధర్నాను విజయవంతం చేయాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

చలో మాదిగ చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దళిత రత్న భూషి మహేష్ అన్నారు. గురూరం తుర్కపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య పిలుపుమేరకు మండల అధ్యక్షుడు జేరిపోతుల గిరి ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన విశ్వరించడం సూచనీయమని అన్నారు. ఆగస్టు 9న ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏబీసీడీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మోత్కుపల్లి రవి, మండల నాయకులు జయ పరశురాం, కె.వెంకట్, జి.పరమేష్, కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త

## శిక్షా సప్తాహ్‌తో సునిషిత బోధనలు

*మిర్యాలగూడ, జూలై 25 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వ శిక్ష సప్తాహ్ విద్యా విధానంతో విద్యార్థులకు సునిషిత అవగాహన కలుగుతుందని మిర్యాలగూడ పట్టణంలోని బకాల్‌వాడిఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల విద్యార్థులకు నీటి వనరుల సద్వినియోగం, పర్యావరణపరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై చిత్రలేఖనం సంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కేంద్రం అమలుచేస్తున్న నూతన విద్యావిధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లమేకల వెంకయ్య, చంద్రయ్య, భాను, శైలజ,సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదలను అదుకుంటాం

*మిర్యాలగూడ, జూలై 25 ప్రభాతవార్త*



పేద విద్యార్థుల సంక్షేమం కోసం అద్వైత ఫౌండేషన్ అధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతామనిసంస్థ చైర్మన్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు బుక్స్, గొడుగులు అందజేశారు.అనంతరం ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేరావత్ శివనాయక్, సతీష్, సురేష్, మహేష్, శ్రీకాంత్, మధు, సాయి, సైదులు, రాంబాబు, అనిల్, గని, సైదిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అరోగ్య శిబరాలు ఏర్పాటు చేయాలి

*మిర్యాలగూడ, జూలై 25 ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నందున వైద్యారోగ్యశాఖ అధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా అరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని బిసి సంఘంమిర్యాలగూడ కో-కన్వీనర్ మురళియాదవ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ డిప్యూటి డిఎంహెచ్ఓ గీతావాణిని కలిసి వినతిపత్రాన్నిఅందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు దోమల వ్యాప్తి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించి కుటుంబ నియంత్రణ కోసం శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అయన వెంట నాయకులు జయ ఎరాజు,వెంకటేశం,బీరప్ప, కుమార్, బిక్షంయాదవ్‌లున్నారు.

## వీధి కుక్కల దాడిలో నెమలి మృతి

*మిర్యాలగూడ, జూలై 25 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురలో గురువారం వీధి కుక్కల దాడిలో జాతీయ పక్షి నెమలి మృతి చెందిన ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎక్కడి నుండి వచ్చిందో తెలియని నెమలిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగాగా యపరచడంతో సవ ాచారాన్ని ఒ‌న ‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు, అటవీశాఖ అధికారులకు అందజేయగా, అక్కడికి చేరుకున్న అటవీశాఖ అధికారులుఅప్పటికే నెమలి మృతి చెందినట్లు నిర్ధారించారు.



కాల్వపల్లి అటవీ ప్రాంతంలో నెమలి మృతదేహాన్ని ఖననం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు



అధికారులు తెలిపారు. కాగా పట్టణ నడిబొడ్డులో ఉన్న ఇస్లాంపురం ప్రాంతంలో నెమలి ఎలా వచ్చిందనే విషయం ప్రశ్నార్థకంగా మారిందని, పట్టణానికి సమీపంలో ఇక్కడ అటవీ ప్రాంతం కూడా లేకపోవడంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 25 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తమ తమ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తామని అబద్ధపు ప్రచారం చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. 2014లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా వంటి హామీలకు నిధులు మంజూరు చేయకుండా తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాజకీయ అవసరాల దృష్ట్యా ఆం ధ్ర ప్రదేశ్, బీహార్ రా ష్ట్రాలకు మాత్రమే బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి మిగిలిన రా ష్ట్రాల పట్ల వివక్షత



చూపడం పట్ల సమైక్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో ఘర్షనాత్మకంగా వ్యవహరించడం ద్వారా రాష్ట్రానికి నష్టం జరిగిందన్న సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెపుతారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీమండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి, మాజీ సర్పంచ్‌లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, ఉస్తేల చినలింగారెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపు కేసు

### - భర్తకు 10 సంవత్సరాలు, అత్త మామలకు 7 సంవత్సరాలు జైలుశిక్ష


*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త*

భార్యను అదనపు కట్నం కోసం వేధించి మరణానికి కారణమైన భర్తకు 10 సంవత్స రాలు, అందుకు సహకరించిన అత్త మామలకు 7 సంవత్స రాల జైలు శిక్ష వి ధిస్తూ హుజూర్‌నగర్ 2వ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ గురువారం తీర్పు ఇచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బంధం లక్ష్మాద్రి రెండవ కూతురు శ్రావణిని మేళ్లచెరువు మండలం కందిబండకు చెందిన కానుగు రవికుమార్‌కు ఇచ్చి 2014 సం వత్స రంలో వివాహం చేశారు. అయితే వివాహ ఒప్పందంలో భాగంగా కట్నం కింద ఎకరం వ్యవసాయ భూమి, రూ.10 లక్షలు నగదు ఇచ్చారు. అయితే పెళ్లయి న కొంత కాలానికి భర్త రవికుమార్, అత్త మామలు వెంకటేశ్వర్లు రాజ్యంతోపాటు ఆడపడుచు బాగ్యలక్ష్మి అదనంగా కట్నం కావాలంటూ వేధించడం జరిగింది. ఈ విషయంలో శ్రావణి తల్లి దండ్రులు అల్లుడికి అత్త మామలకు నచ్చచెప్పి మరో రూ.4 లక్షలు ఇస్తామని నచ్చజెప్పి సర్ది చెప్పారు. అయినా ఈ విషయంలో తిరిగి వేధింపులు మొదలు కావడంతో శ్రావణి 2017 ఫిబ్రవరి 18న అత్తగారింట్లో ఉరి వేసుకొని మృతి చెందింది. ఈ విషయంలో శ్రావణి తండ్రి లక్ష్మాద్రి వేధింపుల కా రణంగా తన బిడ్డ చనిపోయిందని ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేయగా కోదాడ డీఎస్పీ రమణారెడ్డి కేసు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ విషయంలో కోర్టులో విచారణ జరిగి నిందితుల్లో ముగ్గురిపై కేసు నిరూపణ కావడంతో భర్త రవికుమార్ 10 సంవత్స రాలు, అత్త మామలు వెంకటేశ్వర్లు, రాజ్యంకు 7 సంవత్స రాల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి జూలై 25 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరిన గ్రామస్తులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను హైదరాబాదులోని మినిస్టర్స్ కోటర్స్‌లో పల్లె పహాడ్ గ్రామస్తులు గురువారం కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పది రోజుల్లో సాంక్షన్ లెటర్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాగిళ్ల పురం సతీష్, పాంగల బాలకృష్ణ, దాసరి గురు శ్రీశైలం, దేశ పాండ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తీజ్ నిమజ్జనోత్సవం

*త్రిపురారం,25జూలై,ప్రభాతవార్త:*



గిరిజనుల సాంప్రదాయ వేడుక బంజారా లోగోంక్ ఉత్సవ్ తీజ్ వేడుకలు గురువారం మండలంలోని నడిమితండా,లక్పతి తండా గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా,ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన యువతి యువకులు గ్రామ పెద్దలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షణీయమైన తలపాగాలతో గత 9 రోజులుగా నిర్వహిస్తున్న తీజ్ వేడుకల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధానవత్ భాస్కర్ నాయక్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధనావత్ పద్మ,గిరిజన నాయకులు హర్యానాయక్ ,సేవా నాయక్,రామకోటి, సోమని విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 25 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండల పరిదిలోని బూరుగడ్డ గ్రామ పంచాయితీ సిబ్బందికి అదే గ్రామానికి చెందిన మ ంత్రిప్రగడ రమేష్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి, గ్రామ పంచాయితీ కార్యదర్శి మంత్రిప్రగడ గిరిజాకుమారి, వారి కుమారులు మంత్రిప్రగడ విశ్వామిత్ర, కుమార్తె యశోధరల సహకారంతో గురువారం కోదాడ డివిజన్ పం చాయితీ అధికారి యాదగిరి, హుజూర్‌నగర్ ఇంఛార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరిబాబుల చేతుల మీదుగా గురువారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్య సేవలందిస్తున్న గ్రామపంచాయితీ సిబ్బందికి దుస్తులు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

*తిరుమలగిరి సాగర్, జూలై 25,*



ప్రభాతవార్త: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎన్ఎం సరిత అన్నారు. గురువారం తిరుమలగిరి (సాగర్) మండల ంలోని శీతలతండాలో అమె ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులపై సర్వే చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి తొట్లను శుభ్రం చేసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిని తీసివేసి ఉపయోగం లేని గాబులను బోర్లించాలని సూచించారు. ఇంటికి తిరిగి జ్వరం సర్వేలో భాగంగా అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

# ఛలో పోచంపల్లి కార్యక్రమానికి భారీ ర్యాలీగా తరలిన నేతన్నలు




ఆలేరు (ప్రభాతవార్త): ఛలో పోచంపల్లి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణ కేంద్రంలోని కొండ లక్ష్మణ బాపూజీ విగ్రహానికి పద్మశ్రీ అవార్డ్ గ్రహీత చింతకింద మల్లేశం, ఆలేరు పట్టణ పద్మశాలి అధ్యక్షులు పాసికంటి శ్రీనివాస్ పూలమాలలు వేసి, చేనేత కళాకారులతో కలిసి భారీ ర్యాలీగా స్వామి వివేకానంద విగ్రహం వరకు చేనేత రహిత ప్రింటింగ్ చీరలను, చేనేత చట్టం 1986 అములకై ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నినాదాలు చేస్తూ చేనేత కళాకారులు 300 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం నుండి నాలుగు డిసిఎంలలో, ఎనిమిది కార్లలో ఛలో పోచంపల్లి కార్యక్రమానికి భారీగా తరలివెళ్లినట్లు ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం నాయకులు, ఆలేరు మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు, పద్మ సుదర్శన్, బడుగు జహంగీర్, ఆడెపు బాలస్వామి, గుజ్జ అశోక్, బేతి శ్రీనివాసు, భోగ సంతోష్, భోగ వెంకటచలం, ఎలగందుల యాదగిరి, రేగోటి వెంకటేష్, మెరుగు శ్రీధర్, రచ్చ దత్తు, ఎలగందుల ఉమా ఋషి, సత్య ఋషి తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్ పేటలో శాంతి నగర్ జంగాల కాలనీ చెందిన కల్లెం బాల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎసన పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె మహేష్ గౌడ్, పడతాం జామువా, మోతె అబ్రహం, సారయ్య, మోతె లాలు, మోతె నర్సింహులు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్‌భారత్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

వలిగొండ (ప్రభాతవార్త):



పంచాయితీ రాజ్ శాఖ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పనులను భారత ప్రభుత్వ ఆగాకాన్ ఫౌండేషన్ ప్రమోద్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాగారం గ్రామంలో జరిగిన పనులను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంపోస్టు షెడ్, నర్సరీలను పరిశీలించారు. అదేవిధంగా గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. తనిఖీలో పరిశీలించిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సూచనలు, సలహాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌బీఎంలు సెల్వరాజ్, నజీర్, జిల్లా ఎస్‌బీఎంలు నాగేంద్ర బాబు, మురళి, పంచాయతీ కార్యదర్శి అశ్విని తదితరులు పాల్గొన్నారు

# ఋణ మాఫీ అయిన రైతులు రినవల్స్ చేసుకోవాలి

వలిగొండ (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు చేసిన లక్ష్యలోపు ఋణ మాఫీ అయిన రైతులు రెనువల్స్ చేసుకొని డబ్బులు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ రైతులకు సూచించారు. గురువారం తనిఖీలో భాగంగా వలిగొండ పీఏసీఎస్ సెంటర్‌లోని గోడాములో ఉన్న నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీఏసీఎస్ సెంటర్లలో రైతులకు ఎప్పుడు యూరియా నిల్వలు ఉంచాలని సూచించారు. ఋణ మాఫీ అయిన రైతుల మనోభావాలను తెలుసుకొని వారు సంతోషంగా ఉన్నారని, తిరిగి ఋణం పొందాలని సూచించారు. అదేవిధంగా పహిల్వాన్‌పురంలో ఋణ మాఫీ అయిన రైతులతో మాట్లాడారు. అనంతరం వలిగొండ రైతు వేదికలో రైతు భీమాపై రైతులకు అవగాహన కల్పించారు. అర్హులైన రైతులు 5.8.2024లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఒ అంజనీదేవి, ఏఈఓలు మహేష్, శృతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

## టీడబ్ల్యూజెఎఫ్

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య(టీడబ్ల్యూజెఎఫ్) ముందంజలో ఉందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాటాల వారధి ఫెడరేషన్‌లో ప్రతీ జర్నలిస్ట్ చేరాలని సూచించారు. జర్నలిస్టులు నిత్య జీవితంలో నేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెరబోయిన నర్సింహులు, ముత్యాల జలంధర్, సీనియర్ నాయకులు మట్టయ్య, ఎస్.కే.ఉస్మాన్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దిగోజు నాగ చారీ, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగల కుమారస్వామి, ఆరే నర్సింహులు, పోలేపాక మత్స్యగిరి పాల్గొన్నారు..

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి

## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రంతో పాటు జిల్లాకు సైతం తీవ్రమైన అన్యాయం జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దుయ్యబట్టారు. తెలంగాణపై కేంద్రానికి ఉన్న వైఖరిపై కాంగ్రెస్ పార్టీలో కలిసి భువనగిరి మున్సిపల్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద గురువారం సేవాదళ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ గౌడ్, హీరే కార్ శ్రీనివాస్, డాకూరి ప్రకాష్, గ్యాస్ చిన్న, కొల్లూరి రాజు, కాకునూరి మహేందర్, డిఎన్ చారి, సిరిపంగ చందు తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలి

మోటకొండూర్ (ప్రభాతవార్త):



బాలికలు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ హర్ష తెలిపారు. ఆమె గురువారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యకలాపాలలో భాగంగా క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలు ప్రతికడలలో నైపుణ్యం పెంచుకోని జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అవార్డులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలలకు గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమములో భార్గవి, మనీషా, ప్రిన్సిపాల్ జ్యోతి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



ఈనెల 27, 28 తేదీల్లో రమన్నపేటలో జరగనున్న సిఐటియు జిల్లా విద్యా, వైజ్ఞాన తరగతులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని సుందరయ్య భవనంలో గురువారం ఊరది రామచంద్ర అధ్యక్షతన మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, బట్టు కొండయ్య, యాదగిరి, వరమ్మ, శాంతమ్మ, నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో ఎస్‌పి ఆకస్మిక పర్యటన




పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి

*గరిడేపల్లి, జూలై 25 ప్రభాతవార్త*

హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని పలు పోలీస్‌స్టేషన్‌లను సూర్యాపేట జిల్లా ఎస్‌పి సన్‌ప్రీత్‌సింగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా గరిడేపల్లి పోలీస స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్‌ల పరిసరాలను, రికార్డులను ఆయా మండలాలకు సంబంధించిన సమస్యాత్మక గ్రామాలపై ఆయన ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బంది వివరాలను, నేరాలు జరుగుతున్న తీరును ఆయన సంబంధిత ఎస్‌ఐను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరుగుతున్న సంఘటనలు వాటిపై నమోదయిన కేసులు, వాటినిన అదుపు చేసే విషయంలో తీసుకుంటున్న చర్యలపై సంబంధిత ఎస్‌ఐను వివరాలు అడిగి తెలసుకున్నారు. జిల్లాలో అతిపెద్ద రెండవ మండలమైన గరిడేపల్లిలో పోలీస్ సిబ్బంది తక్కువగా ఉన్నారని ఎస్‌పి దృష్టికి విలేకరులు తీసుకురాగా పరిశీలిస్తామని తెలిపారు. రాజకీయ చైతన్యవంతమైన గ్రామాలు చాలా ఉన్నాయని, ఇటివల కొన్నిచోట్ల దొంగతనాలు ఎకు కవయ్యాయని విలేకరులు అడుగగా నేరాలు, దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కోదాడు డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి ఎస్‌ఐ ఈట సైదులు,ఏఎస్‌ఐ రాములు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన సంఘం చైతన్య సదస్సును జయప్రదం చేయండి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త*



ఈనెల 30, 31న జరిగే గిరిజన సంఘం చైతన్య సదస్సు ను జయ ప్రదం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు భూక్యా పాండునాయక్, జిల్లా అధ్య క్షుడు మాలోతు బాలునాయక్‌లు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో గిరిజన నాయకులతో కలిసి జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా రాష్ట్రవ్యాప _ంగా గిరిజనులకు అనుకూలమైన చట్టాలు అమలయ్యాయన్నారు. అటవీ హక్కు చట్టం 2006 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు పట్టాలివ్వాలని చేసిన పోరాటాల ఫలితమే గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 4లక్షల 50వేల ఎకరాలకు హక్కు పత్రాలు లభించాయనా న్నరు. కానీ సూర్యాపేట జిల్లాలో 4,200 ఎకరాలకు గిరిజనులు దరఖాస్తు చేసుకుంటే 83 ఎకరాలు మాత్రమే ఇచ్చారని అన్నారు. నియోజకవర్గంలో మఠంపల్లి, పాలకీడు, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో సాగు చేసుకుంటున్న 2,500ఎకరాల పోడు భూములకు గిరిజనులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సిమెంట్ పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవా ్వలని కోరారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సే న్, గిరిజన సంఘం నియోజకవర్గ అధ ్యక్షులు బాణోతు వెంకటేశ్వర్లు, నాయకులు తేజావత్ వెంకన్న, సక్కుబాయి, వెంకీనాయక్, బాణోతు అనిల్, చంద్రునాయక్, బాణోతు సోనిభాయి, బాణోతు భద్రమ్మ, రామారావునాయక్, మంగ్తీబాయి, గోపిచంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్ధులు లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే నిరుపేద విద్యార్థులు లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి కోరారు. గురువారం నేరేడుచర్ల మండలం ఫత్తేపురం ప్రాధమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థి ్ధనీ విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవయే మార్గంగా పేద విద్యార్థినీ విదా ్యర్థులకు పంపిణీ చేస్తున్న నోటు పుస్తకాలను ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు తెలుగు భాషలో చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్చుకొని ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు నోటు బుక్స్‌లో రాసుకొని విజ్ఞానవంతులు కావాలని కోరారు. ఇంగ్లీష్ భాష కూడా ధారాళంగా చదవడం, రాయడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజస్విని, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలి

*మేళ్లచెరువు జూలై 25 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన మండలస్థాయి గిరిజన సదస్సులో సంఘ రాష్ట్ర నాయకులు పాండునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల 11లక్షల ఎకరాల పోడు భూములను నిరుపేద గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈనెల 30, 31 తేదీల్లో మఠంపల్లిలో జరుగు గిరిజన చైతన్య సదస్సులో భరీ సంఖ్యలో గిరిజనులంతా పాలో ్గనాలని పిలుపునిచ్చారు. గిరిజన చైతన్య సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘ ముఖ్య నాయకులు మా లోతు బాలునాయక్, భూక్య పాండునాయక్, తేజావత్ స్వామి, బాణోతు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు, పెద్దసంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

*గరిడేపల్లి,జూలై 25 ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చేసే విధంగా పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్ కోరారు. గరిడేపల్లి మండలంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆయన గరిడేపల్లిలో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్‌సిని ప్రకటించాలని, పెండింగ్ కరువు భత్యాన్ని మంజూరు చేయాలని,కెజిబివి లో పనిచేసే వారికి కనీస టైం స్కేల్ వర్తింపచేయాలని కోరారు. 317 బాధితులకు స్థానికత ఆధారంగా న్యాయం చేయాలని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలను అందించాలన్నారు. పాఠశాలల్లో పారిశుద్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని గరిడేపల్లి, తుంబాయిగడ్డ,పరెడ్డిగూడెం, కస్తూర్బా పాఠశాల,కల్మల్‌చెర్వు, సర్వారం, కీతవారిగూడెం, పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల సంఘం నాయకులు ఎలక సైదిరెడ్డి, బాల సైదిరెడ్డి, రవీందర్, సైదులు, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, వీరస్వామి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలంలోని గ్రామ పంచాయితీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 నెలల నుంచి పంచాయితీ కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు విడుదల చేయాలన్నారు. జీతాల చెల్లింపుకు ప్రత్యేక స్పెషల్ గ్రాంట్ విడుదల చేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. కార్మికులకు ఇపిఎఫ్, ఇఎస్‌ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు షేక్ హసేన్‌మియా, కార్మికులు కొప్పుల వీరారెడ్డి, చలికంటి శ్రీను, పొదిల నాగరాజు, పారుపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలు పట్టించుకోని ప్రభుత్వ పాలకులు



పెద్దవూర, జూలై 25 ప్రభాతవార్త:

పెద్దవూర మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను కేవీపీఎస్ ఆధ్వర్యంలో హాస్టల్ సమస్యలపై సర్వే నిర్వహించినారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకొని తదానంతరం కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున మాట్లాడుతూ స్కూల్ ఒపెన్ అయి నెలన్నర అవుతున్న హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుప ్పట్లు ఇవ్వలేదని అన్నారు. నేటి ధరల పెరుగుదల కనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు రూ.2500 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలని విద్యార్థులు ఆదుకోవడానికి ఆట వస్తువుల ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు విద్యార్థులను పట్టించుకోకుండా వార్డులను కలిసిపోతున్నారని మెనూ ప్రకారం హాస్టల్‌లో వండి పెట్టడం లేదని వార్డెన్ స్థానికంగా ఉండక పోవడం వల్లన విద్యార్థులను పట్టించుకునే నాథుడు లేరని అన్నారు. ఒకవేళ రాత్రి పూట కరెంటు పోతే అంధకారంలో విద్యార్థులు ఉండవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ నాయకులు దోరేపల్లి మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎన్నిక



మద్దిరాల, జూలై 25 ప్రభాతవార్త:

మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాగిరి మల్లేష్ బుధవారం మండల కేంద్రంలోని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు ప్రతే ్యక ధన్యవాదాలు తెలియజేశారు. ఫోటోగ్రాఫర్ వృత్తి ఎంతో నైపుణ్యంతో చేస్తే సంఘంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. మండల అసోసియేషన్ సభ్యులకు ఏ చిన్నం కష్టం వచ్చిన ముందుండి తన వంతు సమస్య తీరేంత వరకు అంతవరకు ఉంటానని అన్నారు. ఫోటోగ్రాఫర్ జీవితాలు చిన్నాభిన్నమవుతున్న పెరుగుతున్న రేట్లకు తట్టుకుని సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు రాచమల్ల సంతోష్, కోశాధికారి తాళ్లపల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్, గౌరవ అధ్యక్షులు చిలువేరు వెంకన్న, జంపాల అశోక్, రాంపాక రామలింగం, చిలువేరి చ ంద్రయ్య, తాళ్లపల్లి శివకృష్ణ, సభ్యులు ప్రభాకర్, రామలింగయ్య, వెంకన్న, సంతోష్, నారాయణ, శివకృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పందిరి ప్రతాప్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

వేములపల్లి ప్రభాతవార్త:



వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పీఎసిఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి ప్రతాప్ వ ారం రోజులక్రితం స్వంత ‍పని మీద సూర్యాపేట వెళ్లడం జరిగింది. అకస్మాత్తుగా వచ్చిన హైబీపీతో ద్విచక్ర వాహనంపై నుంచి కిందికి జారిపడగా తలకు తీవ్ర గాయమైన ప్రతాప్‌ను సూర్యాపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం కోమాలో ఉన్న పందిరి ప్రతాప్‌ను మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు పరామర్శించారు. ప్రతాప్‌కు ఆసుపత్రిలో అందిస్తున్న చికిత్స ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ రైతు బంధు అద్యక్షులు మాలి శంకర్ రెడ్డి, మాజీ ఏంఎసి డైరెక్టర్ గుర్రం శ్రీనివాస రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాగవేల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం సూర్యాపేట రహదారి మరమత్తులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

వేములపల్లి ప్రభాతవార్త:

గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని భీమవరం సూర్యాపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్) రోడ్డు భవనాలు శాఖ అధికారులను సంప్రదించి రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను కంకర మట్టితో పూడ్చి వేశారు. గురువారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బీఎల్ఆర్ రోడ్డు మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిన అర్జున్, కాంగ్రెస్ నాయకులు బీరెల్లి సతీష్ రెడ్డి, శీలం శ్రీనివాస్, తో పాటు బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## రైతు భీమా కోసం నమోదు చేసుకోవాలి

-ఏడిఏ పోరెడ్డి నాగమణి

వేములపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకం కోసం ఇప్పటివరకు నమోదు చేసుకొని రైతులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ ఏడిఏ పొరెడ్డి నాగమణి తెలిపారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం, రావులపెంట గ్రామాలలో చేపట్టిన రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. రైతు బీమా కోసం ఆగస్టు 4లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మేకల రుషేంద్రమణి, వ్యవసాయ విస్తరణాధికారులు మాల్సుర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యం

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కేవలం పీఆర్‌టీయుతోనే సాధ్యమవుతుందని టిఆర్టియు నాయకులు అన్నారు. గురువారం పిఆర్‌టీయు నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాడ్గులపల్లి మండలంలోని మాడ్గులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్ ఇందుగుల, ఎంపీపీఎస్ ఇందుగల, జడ్పీహెచ్ఎసన అగా మోత్కూర్ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ స్రపధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూక్య లక్ష్మణ్ నాయక్, మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ రవూఫ్, నిరంజన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అలుగువెల్లి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## సమస్యల పరిష్కారంలో డీటీఎఫ్ ముందంజ

మద్దిరాల, జూలై 25 ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డీటీఎఫ్ ముందంజలో ఉంటుందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య అన్నారు. మద్దిరాల మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతతో నిజాయితీగా పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం డీటీఎఫ్ అన్నారు. బదిలీ పొందిన ఉపాధా ్యయులందరిని వెంటనే రిలీఫ్ చేయాలని అన్నారు. 317జీవో ద్వారా బదిలీ పొందిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో సర్వీస్ పర్స న్‌లను నియమించాలన్నారు. పెండింగ్ బిల్లులన్నింటిని వెంటనే చెల్లిచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.రాములు, ప్రధాన కార్యదర్శి బి.దేవేందర్, సీనియర్ నాయకులు దండు వెంకటనారాయణ, మండల నాయకులు బుస్సా వెంకటేశ్వర్లు, నకిరేకంటి వెంకన్న, వై.చంద్రశేఖర్‌రెడ్డి, బొప్పని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన 100 పడకల ఆసుపత్రి పనులు పునరుద్ధరించాలి

తుంగతుర్తి, జూలై 25 ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శంకుస్థాపన చేయగా నూతనంగా గెలిచిన ఎమ్మెల్యే సామేల్ పనులు ప్రారంభం చేశారు. అట్టి పనులు పూర్తి కాకుండానే నెలరోజుపైగా పనులు ఆపివేయడం జరిగింది. అట్టి విషయాన్ని విచారించగా చేసిన పనులకు బిల్లు రానందున పనులు నిలిపివేసినట్టు తెలిసింది. అందువల్ల ఆపిన పనులను తిరిగి ప్రారంభించాలని రానటు వంటి బిల్లులను విడుదల చేయించే విధంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. ఈ ప్రాంత పేద ప్రజలకు సర్కారు వైద్యం అందేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్లను పరిశీలించిన జడ్పీ సీఈవో

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం జెడ్పి సీఈఓ అప్పారావు, డిఆర్‌డిఏపిడి మధుసూదన్ రాజులు తాటిపాముల, వెలిశాల, తొండ గ్రామాలలో దళిత బంధు యూనిట్లు తీసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి పరిశీలించారు. దళిత బంధు పొంది వ్యాపారం ఏ విధంగా నడుస్తుందని, వారి నుంచి సమాచారాన్ని సేకరించారు. మంచిగా వ్యాపారం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు తెలిపారు. వారి వెంట ఎంపీడీవో లాజర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పి సీఈవో

తిరుమలగిరి ప్రభాతవార్త:




తిరుమలగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సూర్యాపేట జెడ్పి సీఈఓ అప్పారావు, డిఆర్‌డి ఏపిడి మధుసూదన్ రాజ్ మండల పరిశుద్ధ కార్యాలయాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, ఈజీఎస్ సిబ్బందితో వనమహోత్సవం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. గ్రామాలలో పెట్టిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారు తెలిపారు. గ్రామాలలో ఎవరు పరిధిలో ఉన్న వారు వారి మొక్కలను చనిపోకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్ మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, ఎంపీఓ వారయ్య, పాల ఆఫీసర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవాన్ని పరిశీలించిన సూర్యాపేట జిల్లా డిఆర్డిడిఏపిడి

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో గల వన మహోత్సవ నర్సరీలను గురువారం సూర్యాపేట జిల్లా జెడ్పి సీఈఓ అప్పారావు, డిఆర్‌డిఏపిడి మధుసూదన్ రాజ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి నర్సరీలలో మొక్కలను పెంచి గ్రామాలలో ప్రతి ఇంటికి సరఫరా చేసి పెట్టిన ప్రతి మొక్క బతికే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రతి మనిషి ఒక మొక్క నాటినట్లయితే వర్షాలు సమృద్ధిగా పడతాయని వారు తెలిపారు. వారి వెంట ఎంపీడీవో లాజర్, ఎంపీఓ మారయ్య, కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్పోస్టుల పరిశీలన

-సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

-ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**ప్రభాతవార్త సూర్యాపేట:** హుజూర్నగర్ నియోజకవర్గంలోని నేరేడు చర్ల, గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్నగర్ పోలీస్ స్టేషన్లను గురువారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తనిఖీ చేశారు. మట్టపల్లి వద్ద అంతర్రాష్ట్ర చెక్పోస్ట్‌ను తనిఖీ విధుల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ల నందు పరిసరాలు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేర ప్రవృత్తి, తెలుపు మ్యాపులు, మండల భౌగోళిక స్థితిగతులు, సరిహద్దు పరిస్థితులు, హిస్టరీ షీట్స్ గురించి యా పోలీస్ స్టేషన్ అధికారులను అడిగారు. ఆయన వెంట డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ చరమందరాజు తదితరులు ఉన్నారు.

# గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్

-15 గ్రాముల గంజాయి, స్కూటీ స్వాధీనం



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని టీచర్స్ కాలనీ పరిధిలో గల అండర్ పాస్ బ్రిడ్జి వద్ద గురువారం గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నాగుల మహేష్ బర్కత్ పుర హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి స్కూటీపై భువనగిరికి గంజాయి నప్పై చేస్తున్నాడు. అన్న సమాచారంతో పట్టణ పోలీసులు నిఘా చేసి నిందితుడిని గుర్తించి అరెస్టు చేసినట్లు 15 గ్రాములు గంజాయితోపాటు టు వీలర్ స్కూటీని సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

## ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి

భువనగిరి ప్రభాతవార్త:



జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండలంలో కస్తూరుబా గాంధీ పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యకలాపాలలో భాగంగా బాలికల శిశు అభివృద్ధి అధికారిని రాధ గ్రంధాలయ ప్రారంభోత్సవం చేశారు. ఇందులో భాగంగా శిశు అభివృద్ధి అధికారి రాధ మాట్లాడుతూ.. ఆడ పిల్లలు అని రంగాలలో ముందు ఉండాలని, చదువుకొని ఒక లక్ష్యముని చేరుకోవాలని, అడ పిల్ల రక్షణగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష, భార్గవి, మనీషా, ప్రత్యేక అధికారిని పద్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వప్రాథమిక విద్యానిలయాలుగా అంగన్వాడీలను ఆధునీకరించాలి

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పూర్వప్రాథమిక విద్యానిలయాలుగా అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు గాను కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 695అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగా అన్ని మౌళిక సదుపాయాలు వీటిలో కల్పించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వేసే పెయింటింగ్ చిన్నారులకు విద్యాబోధన సులభంగా అర్థం అయ్యేవిధంగా ఉండాలన్నారు. కేంద్రాల గోడలపై పెయింటింగ్ రూపకల్పన వినూత్నంగా ఉండాలని, అందుకు సంబంధించిన రూపకల్పన వివరాల నివేదికను సమర్పించాలన్నారు. అలాగే జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికచేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, లైట్లు, ఫ్యాన్లు, ప్రహరీగోడ, తాగునీరు, సంప్‌లు, ట్యాంక్‌లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర సౌకర్యాల పనులను నాణ్యతతో చేపట్టాలని పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మౌళిక వసతుల కల్పనకు పూర్తి బడ్జెట్ ప్లాన్ నివేదిను సమర్పించాలన్నారు. సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ డీడబ్ల్యుఓ జయంతి, డీఈవో రాము, పీఆర్ ఈఈ శ్రీనివా సరావు, మిషన్‌భగీరథ ఈఈ శ్రీకాంత్, సీడీపీఓలు, ఫ్లోరెన్స్ రమాదేవి పాల్గొన్నారు.

## ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన డొల్ల బడ్జెట్

-సట్టు తిరుమలేష్



**రాజాపేట ప్రభాతవార్త:** బట్టి మాటలన్ని వట్టి మాటలేనని, గ్రామీణ ప్రాంతాల అన్ని వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లే విధంగా డొల్ల బడ్జెట్ ఉందని తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి, రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గానికి రాజాపేట మండలానికి బడ్జెట్ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పథకాలను కొన్నింటిపై బడ్జెట్‌లో పూసే లేకపోవడం విడ్డూరం అన్నారు. కొత్త పథకాల ఊసే లేకపోవడంతో పాటు, రైతు భరోసా పథకంపై ఆశలు విధించే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. దీంతో వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి, ప్రజాసంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టే పరిస్థితి లేదని స్పష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మొల్లగూడెం అధ్యక్షుని పరామర్శించిన తిరుమలేష్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం మొల్లగూడెం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ తల్లి ఇటీవల మరణించగా గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబానికి మనోధైర్యం ఇస్తూ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, తాజా మాజీ జెడ్పిటీసీ చావకుర గోపాల్ గౌడ్, సందిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జశ్వంత్, రెడ్డబోయిన రాజు, గోదుగురాజు, ముల్కల రవి పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్‌పండుగ

శాయంపేట, జూలై 25, ప్రభాతవార్త



గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని సూర్యనాయక్‌తండా మాజీ సర్పంచ్ భూక్య రమేష్ అన్నారు. లంబాడ కులంలోని అవివాహితులైన యువతులు జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ ఉత్సవం గురించి గిరిజన యువతులు తొమ్మిది రోజులు అత్యంత నిష్టగా పూజలు చేస్తుంటారని తీజ్ ఉత్సవాల చివరి రోజున బుట్ట నుంచి మొలకలు వేరుచేసి పురుషుల తలపై పెడతారని వాటిని ఇళ్లకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అనంతరం మొలకలను భజ భజంత్రీల నడుమ పాటలు పాడుతూ ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులలో నిమజ్జనం చేస్తామని అన్నారు. తీజ్ ఉత్సవం ముగింపు సందర్భంగా సూర్యనాయక్‌తండాలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దమనిషి బానోతు మొగిలి, మాజీ ఉపసర్పంచ్ వస్రం, అజ్మీర లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి రెడ్యనాయక్, గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాలోతు రామన్, బాష, లింగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే ముప్పే

## విద్యుత్ వినియోగంలో అప్రమత్తత అవసరం

## సమస్యలు వస్తే అధికారులను సంప్రదించాలి

## జాగ్రత్తలు పాటిస్తే మేలు

**బీబీనగర్, జూలై 25 ప్రభాతవార్త**

ఈ ఏడాది వర్షాలు ఆలస్యమయ్యాయి. గత నాలుగు, ఐదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. రైతులు ఇప్పటికే తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మండల పధిలో బీబీనగర్, కొండమడుగు మెట్టు, నెమరుగొమ్ముల, వెంకర్యాల, గుర్రాలదండి గ్రామాల్లో మొత్తం 5 సబ్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 20674 మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. వ్యవసాయ వినియోగదారులు సుమారు 6200 ఉన్నారు. ఇప్పటికే సాగు పనుల్లో నిమన్నమైన రైతులు, కూలీలు, గృహ విద్యుత్ వినియోగదారులు అజాగ్రత్త వల్ల విద్యుత్ ప్రమాదాలకు గురౌతూ ప్రమాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణం చిన్న అజాగ్రత్తతో కొనిన సారు ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. దుస్తులు ఆరవేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఇనుప తీగలను వినియోగిసు _ంటారు. ఆ తీగలు ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదాలకు కారణం అవుతుంది. ప్లాస్టిక్ లేదా సాదారణ తాగు ఉపయోగిస్తే ప్రమాదాల నుంచి బయటపడొచ్చు. దీంతో పాటు అవగాహన లోపంతో వినియోగదారులు తమ గృహాలకు విద్యుత్ సరఫరా చేసే తీగలు, విద్యుత్ పరికరాలు నాసిరకం వాడటం, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ల వద్ద భద్రతా ప్రమాణాలు(ఎరి _ంగ్) పాటించకపోవడంతో విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి.



### పాటించాల్సిన సూచనలు..

ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్ మోటార్లు, పైపులు, ఫుట్ వాల్వులను పొరపాటున తాకకూడదు. వ్యవసాయ పంపసెట్లు, స్టార్టర్లను విధిగా ఎర్గింత్ చేయాలి. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయని పరికరాల వల్లే ఎక్కువగా జరుగుతాయి. ఎర్త్ చేయబడిన మోటార్లు, స్టార్టర్లు, జిఐ పైపులు, ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం, దీంతో పాటు రైతులు వినియోగదారులు తమ గృహాలు, బోరు బావుల మోటార్ల వద్ద తలెత్తే విద్యుత్ సమస్యలను స్వయంగా మరమ్మత్తు చేసుకోవడం ప్రమాదాలకు కారణమౌతాయి. అలా చేయకుండా అర్హత కలిగిన విద్యుత్ సిబ్బందితో పనులు చేయించుకోవాలి. వ్యవసాయ పంపు సెట్లకు ఫేజ్ కన్వర్టర్ వాడటం నిషేదం. వ్యవసాయ మోటార్లు, గృహాల్లో అతుకులు లేని సర్వీసు వైరును ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుంది. విద్యుత్ లైన్ కింద పందిరీలు వేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. వర్షాకాలంలో స్తంభాలు తడిగా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున మనుషులు, పశువులు స్తంభాల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. వైరింగ్ సరైన ఎర్తింగ్ చేయాలి. నాణ్యమైన ప్లగ్గులు, సెల్ఫోన్ చార్జర్లు వాడాలి. ట్రాన్స్పార్మర్ల వద్ద అనధికారంగా ప్యూజులు మార్చడం, రిపేరు చేయడం, ఏబి స్విచ్చుల ఆపరేట్ చేయడం, కాలిన తీగెలను సరి చేయడం ప్రమాదకరం. చేపల వేటకు విద్యుత్ తీగలను అమర్చడం వల్ల షాక్ గురై చనిపోయే ప్రమాదం ఉంది. సెల్ఫోన్ చార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడటం వల్ల విద్యుత్ షాక్కు గురై మృతి చెందుతారు. జంతువుల నుంచి పంట రక్షణకు విద్యుత్ పెన్సింగ్ రిత్యా నేరం. పొలాలకు విద్యుత్ కంచెలు వేయరాదు. వర్షాలు కురిసినప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాలు స్టే వైర్లు, సపోర్టు వైర్లను తడిసిన విద్యుత్ పరికరాలను తాకకూడదు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకకూడదు. గమనించిన వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేయాలి. ఎవ్వరికైనా పొరపాటున విద్యుత్ షాక్ తగిలితే దగ్గరలోని వ్యక్తులకు షాక్కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం స ంభవించిన వ్యక్తిని ముట్టుకోకూడదు. షాక్కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని(కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను మాత్రమే ఉపయోగించాలి.

### సమస్యలు వస్తే సంప్రదించండి : దాచెపల్లి మనోహర్‌రెడ్డి బీబీనగర్ ట్రాన్స్కో ఎఇ

వర్షాలు కురుస్తున్నాయి. రైతులు, వినియోగదారులు విద్యుత్ సమస్యలు వస్తే సంబంధిత లైన్‌మెన్, సిబ్బందికి సమాచారం అందించాలని, సబ్‌స్టేషన్ నెంబర్ 9491065891, సిబ్బంది స్పందించకపోతే ఫిర్యాదు చేయాలి.



# మొరాయిస్తున్న ట్యాబులు

## -సెల్‌ఫోన్‌ల ద్వారా రైతుల లబ్ధిలపై సమాచారం

## -అయోమయంలో రైతాంగం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో పనిచేయని ట్యాబులు, సెల్ ఫోన్‌ల సహాయంతో రైతులకు అధికారులు సమాచారం అందిస్తున్నారు. రైతు రుణమాఫీ సమాచారాన్ని సెల్‌ఫోన్‌ల సహాయంతో సమాచారం అందిస్తున్న వ్యవసాయ శాఖ ఏఈవోలు, సెల్ ఫోన్‌లలో కొన్ని సార్లు సర్వర్ సమస్యలతో యాప్ ఓపెన్ కాకపోవడంతో సమాచారం అందక రైతులు ఇబ్బంది పడుతున్న ఘటనలు ఇటీవల కాలంలో వెలుగులోకి వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే యాదగిరిగుట్ట మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏడి ఆఫీస్‌ను కలుపుతూ వ్యవసాయ కార్యాలయం రైతులకు అందుబాటులో ఉన్నప్పటికీ ఈ కార్యాలయంలో ముగ్గురు ఏఈవోలు విధులు నిర్వహిస్తూ రైతులకు ఉపయోగపడే ముఖ్యంగా రైతుబంధు, రైతు బీమా, పీఎం కిసాన్, క్రాప్ బుకింగ్ మొదలగు సమాచారం ఏఈఓలు కంప్యూటర్లలో ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా చేయాల్సి ఉండగా ప్రస్తుతం యాదగిరిగుట్టలోని శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఈఓలకు గతంలో ట్యాబులు ఇచ్చినప్పటికీ అవి పని చేయడం లేదని చెబుతున్నారు. కేవలం సెల్ఫోన్లో సహాయంతో రైతులకు సమాచారం అందిస్తున్నట్లుగా తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోయారు. కంప్యూటర్లు లేదా ట్యాబులు ఇచ్చినట్లయితే ఇంకా త్వరగా రైతులకు సమాచారం అందించడంలో తోడ్పడుతుందని అన్నారు. ఈ విషయంపై అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసర్ పద్మావతిని ప్రభాతవార్త వివరణ కోరగా ట్యాబులు పనిచేయడం లేదు అనే సమాచారాన్ని తన దృష్టికి తీసుకు రాలేదు అని అన్నారు. అయినప్పటికీ సెల్ఫోన్ ద్వారా కూడా రైతులకు సమాచారం అందించడంలో ఇబ్బందులు జరగటం లేదు అన్నారు. ఏఈఓలు ట్యాబులు పని చేయని విషయాన్ని ఏవో దృష్టికి తీసుకువెళ్తే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు.

# ముసురు వానల ప్రభావంతో యాదాద్రి నిర్మానుష్యం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి భక్తుల తాకిడి పూర్తిగా తగ్గింది. ఆలయ ప్రాంగణాలు, కొండపైన పూర్తిగా నిర్మానుషంగా మారిన యాదాద్రి గత కొద్ది రోజులుగా కురుస్తున్న ముసురు వానల ప్రభావంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల తాకిడి పూర్తిగా తగ్గింది.. ఈ క్రమంలో స్వామివారి కళ్యాణ కట్ట వ్రత మండపాలు పుష్కరిణి ఆలయ తిరువీధులు నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి..

# బడ్జెట్ ప్రతులను అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



శాసనసభలో ప్రవేశపెట్టనున్న 2024- 25 వార్షిక సంవత్సరం బడ్జెట్ ప్రతులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కి ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అందజేశారు. బడ్జెట్ ప్రవేశపెడుతున్న డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

# వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





## : కలెక్టర్ హనుమంత్ కె.జండగే

**సంస్థాన్‌నారాయణపురం, జూలై 25 ప్రభాతవార్త**

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే సూచించారు. గురువారం నారాయణపురం మండలం సర్వేల్‌లోని బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్ధులు, సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్ట్రార్లను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ గదుల్లో ఉన్న సరుకులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను సందర్శించారు. 8,9 తరగతుల విద్యార్ధులతో పాఠాలను చదివించారు. వెనుకబాటు ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. వసతి దృహంలో నూతనంగా పూర్తి అయిన అదనపు గదులను పరిశీలించారు. విద్యార్ధులతో కలిసి భోజనం చేశారు. అనంతరం సర్వేల్ జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్ధులతో పాఠాలను చదివించారు. ప్రత్యేక బోధనా తరగతులు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన తాగునీరు, టాయిలెట్స్ పనులను పరిశీలించి చేపట్టిన పనులకు త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాన్ని సైతం తనిఖీ చేశారు. కేంద్రంలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల నూతన జాతీయ విద్యా విధానం అనుసరించి కేంద్రాల్లో ఆట.. పాటల ద్వారా విద్య అందించాలని పిల్లల ఆరోగ్యమైన ఎదుగుదలకు ప్రతి నెల ఎత్తు, బరువులను పర్యవేక్షిస్తూ సరైన ఆహారం పిల్లలకు అందించడంలో తల్లులకు తగు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్ కృష్ణ, ఎంపిఓ జనార్ధన్‌రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్ఐ కట్ట పాండు, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.